# వార్తపత్రిక

జాతీయ తెలుగు దినపత్రిక

vaarthapatrika.com / epaper.vaarthapatrika.com

TS-02-0297488



vaarthapatrika.com

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను అక్షర రూపం దాల్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే వార్తపత్రిక జాతీయదినపత్రిక స్వాగతం పలుకుతుంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వార్తపత్రికలో, జిల్లాల బ్యూరోలు, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లా, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహావంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9490617567



ఎడిటర్ : మరే చిన్నబాబూ తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 07 మంగళవారం , ఫిబ్రవరి 03 , 2026 , పేజీలు -08 వెల : 2 /-


## మోదీ నాకు గొప్ప స్నేహితుడు..
## భారత్‌పై ప్రతీకార టారీఫ్‌లు తగ్గిస్తున్నా..!



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 02 :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన దూకుడు తగ్గించి భారత్ పట్ల స్నేహహస్తం చాటుతున్నారు. ఈమధ్యే యూరోపియన్ యూనియన్, భారత్ మధ్య స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం కుదరడంతో కంగుతిన్న ట్రంప్.. వెనక్కి తగ్గారు. సోమవారం ప్రధాని నరేంద్ర మిగతా2లో...

## భారత్ సరిహద్దుల్లోకి
# చైనా చొరబాట్లు

ఆర్మీ మాజీ చీఫ్ నరవణెళి పుస్తకంలో వెల్లడి

సభలో మాట్ అలాడకుండా అడ్డుకున్నారు: రాహుల్



2లో

## బుల్లెట్ ట్రైన్ హబ్‌గా
# హైదరాబాద్

బుల్లెట్ ట్రైన్ల కేటాయిపులపై మంత్రి అశ్వినీ వైష్ణవ్



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 02 :** బుల్లెట్ ట్రైన్‌కు హైదరాబాద్ మహా నగరం హబ్‌గా మారుతుందని రైల్వే, ఐటీ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు.బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన రైల్వే ప్రాజెక్టులతోపాటు నిధుల కేటాయింపులను వివరించారు. సోమవారం న్యూఢిల్లీలో మంత్రి అశ్వినీ వైష్ణవ్ విలేకర్లతో మాట్లాడుతూ.. తెలంగాణలో రైల్వే ప్రాజెక్టులకు రూ.5,454 కోట్ల నిధులు మిగతా2లో...

## అడ్డంగా సంపాదించి..అధికార దుర్వినియోగం చేసి
# వేలకోట్లు కూడాబెడితే ప్రశ్నించవద్దా...?

వేలకోట్లు కూడాబెడితే ప్రశ్నించవద్దా...?

బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ సిఎం రేవంత్

రావినారాయణరెడ్డి లాంటి నేతలు అరుదని కితాబు



**హైదరాబాద్,ఫిబ్రవరి 02 :** తెలంగాణలో పదవులన్నీ కేసీఆర్ కుటుంబం అనుభవించి, అక్రమంగా సంపాదించిందని సిఎం రేంవత్ రెడ్డి అన్నారు. వందల ఎకరాల ఫామ్‌హౌస్‌లు, వేల కోట్ల వ్యాపారాలు మీకెలా వచ్చాయి..? బీఆర్ఎస్ నేతలు చేయాల్సిన తప్పులన్నీ చేశారు. నేరాలు చేస్తాం.. ప్రశ్నించవద్దని మీరెలా అంటారు? అక్రమ మార్గాలు ఎంచుకున్నప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా విచారణ తప్పదని సీఎం స్పష్టం చేశారు. రావినారాయణ రెడ్డి స్మారక కార్యక్రమంలో సిఎం మాట్లాడారు. రావి నారాయణరెడ్డి స్ఫూర్తితో తాము పనిచేస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అమరవీరుల స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రావి నారాయణరెడ్డి పురస్కారాన్ని జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి సీఎం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. నిజాం పాలకులకు వ్యతిరేకంగా రావి నారాయణరెడ్డి పోరాటం చేశారు. నాడు ప్రజల కష్టాలు, రాచరిక పోకడలు, అరాచక చర్యలపై పోరాడారు. 500 ఎకరాల భూమిని మిగతా2లో...





## తిరుమల లడ్డూపై
# ఎందుకు మాట్లాడరు

- వైకాపా ట్రాప్‌లో పడకండి
- పార్టీ శ్రేణులకు జనసేనాని హితవు

**మంగళగిరి,ఫిబ్రవరి 02 :** జనసేన పార్టీ జనరల్ బాడీ సమావేశం వేదికగా పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పార్టీ నేతలపై అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా తిరుమల లడ్డూ వ్యవహారం గురించి వైసీపీ చేస్తున్న విమర్శల ధాటిని తిప్పికొట్టడంలో నేతలు విఫలమవుతున్నారని ఆయన అన్నారు. మంగళగిరిలోని పార్టీ మిగతా2లో...

# కులం కాదు..
# గుణం చూసి ఓటేయండి

- మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



**హైదరాబాద్,ఫిబ్రవరి 02 :** మున్సిపల్ ఎన్నికల్లో కులం కాదని.. గుణం చూసి ఓటేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. పైసలు కాదని.. పని చేసేవారికి ఓటు వేయాలని సూచించారు. మంచి అభ్యర్థులు ఏ పార్టీ నుంచి పోటీ చేసినా ఓటు వేయాలని కోరారు. తెలంగాణ జాగృతి మిగతా2లో...

# గ్యారెంటీల పేరుతో ఓట్లు దండుకున్న కాంగ్రెస్

బూటకపు హామీలు - మోసపూరిత వాగ్దానాలు

ఛార్జ్‌షీట్ విడుదల చేసిన బిజెపి చీఫ్ రామచంద్రరావు



**హైదరాబాద్,ఫిబ్రవరి 02 :** గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ఓట్లు దండుకున్నదే కానీ ప్రజలకు చేసిందేమీ లేదని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు విమర్శించారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై రాంచందర్ రావు నిప్పులు చెరిగారు. సోమవారం హైదరాబాద్‌లోని హోటల్ పీపుల్స్ ప్లాజాలో 'బూటకపు హామీలు - మోసపూరిత వాగ్దానాలు' అంటూ కాంగ్రెస్ అరాచక, అవినీతి పాలనపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు ఛార్జ్‌షీట్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ బూటకపు హామీలు, మోసపూరిత వాగ్దానాలు, సేవ్ తెలంగాణ, ఓట్ బీజేపీ థీమ్‌తో ఈ ఛార్జ్ షీట్‌ను విడుదల చేశామన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వలేని పరిస్థితుల్లో రేవంత్ ప్రభుత్వం ఉండటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఉస్మానియా యూనివర్సిటీకి రూ.1000 కోట్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని.. కానీ నేటికి ఒక్క పైసా మిగతా2లో...





2లో

# సిట్ చీఫ్ సజ్జన్నార్ వ్యాఖ్యలు సరికాదు

- చట్టవిరుద్ద ఫోన్ ట్యాపింగ్ అని ఎలా ప్రకటిస్తారు
- ఇది పోలీస్ మాన్యువల్‌కు వ్యతిరేకం అని తెలియదా..?
- కెసిఆర్ విచారణ తరవాత ఘటనపై హరీష్ రావు అభ్యంతరం



**హైదరాబాద్,ఫిబ్రవరి 02 :** చట్టవిరుద్ధ ఫోన్ ట్యాపింగ్ కేసులో కెసిఆర్ విచారణ ముగిసిందని నగర పోలీస్ కమిషనర్, సిట్ ఇన్‌ఛార్జ్ సజ్జనార్ చేసిన ప్రకటనపై మాజీ మంత్రి హరీశ్‌రావు సీరియస్ అయ్యారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం విచారణలోనే ఉన్నప్పుడే ఇల్లీగల్ అని ఎలా తేల్చేశారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ ఇల్లీగల్ అవునా కాదా అనేది ఇండియన్ టెలిగ్రాఫ్ చట్టం నిర్ణయించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ వ్యాఖ్యలను కోర్టు ధిక్కరణ కింద పరిగణించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై విచారణ కొనసాగుతున్న దశలోనే దీనిని అక్రమంగా పేర్కొనడం చట్ట విరుద్ధమని హరీశ్‌రావు తెలిపారు. కానీ ఈ తరహా వ్యాఖ్యలు సిట్ చీఫ్ సజ్జనార్ చేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తుందని విమర్శించారు. రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వా మ్యంలో న్యాయస్థానం తుది తీర్పు ఇచ్చే వరకు ఏ ఆరోపణను కూడా నేరంగా పరిగణించ కూడదన్నది స్థిరమైన న్యాయసూత్ర మని ఆయన స్పష్టం చేశారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 21లో భాగమైన డాక్టరిన్ ఆఫ్ ప్రిజంప్షన్ ఆఫ్ ఇన్నొసెన్స్ చెబుతుందని తెలిపారు. దర్యాప్తు చేయడమే పోలీసుల బాధ్యత తప్ప.. తీర్పు చెప్పే అధికారం వారికి లేదని వ్యాఖ్యానించారు..ఫోన్ ట్యాపింగ్ చట్టబద్ధమా? కాదా అన్నది భారత టెలిగ్రాఫ్ చట్టంలోని సెక్షన్ 5(2), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ అలాగే పీయూసీఎల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు నిర్దేశించిన మార్గదర్శకాలకు మిగతా2లో... మిగతా2లో... మిగతా2లో...

# మేడారం జాతర విజయవంతం


ఊహించిన దానికన్నా పెరిగిన భక్తుల రాక:మంత్రి సీతక్క వెల్లడి



**ములుగు,ఫిబ్రవరి 02 :** మేడారం సమక్క - సారక్క అమ్మవార్ల మహా జాతర విజయ వంతం అయిందని తెలంగాణ పంచాయ తీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క) పేర్కొన్నారు. జాతరకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. భక్తులకు చిన్న చిన్న అసౌకర్యాలు కలిగినందుకు చింతిస్తున్నామన్నారు. వీవీఐపీల తాకిడి వల్లే ట్రాఫిక్ జామ్ అయిందని చెప్పుకొచ్చారు. సమ్మక్క - సారలమ్మ అమ్మవార్లతో తమకు భావోద్వేగ బంధం ఉందని మంత్రి సీతక్క మిగతా2లో...

## ఫోన్ ట్యాపింగ్ దుశ్చర్యలు
# బయటపడాల్సిందే...

- దోషులు ఎవరో తేల్చాల్సి ఉంది
- ఎవరిపైనా కక్షసాధింపు చర్యలు లేవు
- మంత్రి శ్రీధర్ బాబు స్పష్టీకరణ



**హైదరాబాద్,ఫిబ్రవరి 02 :** ఫోన్ ట్యాపింగ్ కేసుపై ఐటీ, పరిశ్ర మల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మిగతా2లో...

# గ్యారెంటీల పేరుతో ఓట్లు దండుకున్న కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)
కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. ఆరోగ్య శ్రీ పథకం కింద వేల కోట్ల రూపాయిల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో విద్య, వైద్యం పూర్తిగా కుంటుపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటీ సంపూర్తిగా అమలు కాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్దిదారులకు అందుతున్నాయని.. తద్వారా లక్షలాది మంది లబ్ది పొందుతున్నారని వివరించారు. షో పుటప్ తప్ప.. రాష్ట్రంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు లేదంటూ రేవంత్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఓట్ల కలెక్షన్ల కోసమే ఇందిరమ్మ ఇళ్లు అంటూ ఎద్దేవా చేశారు. మున్సిపాలిటీలకు చేసిందేమిటో చెప్పాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన నిలదీశారు. 7 మున్సిపల్ కార్పొరేషన్లలో టాక్సీల పేరు మీద భారీ కుంభకోణం జరుగుతోందని విమర్శించారు. దీనిలో రూ. 250 కోట్లకుపైగా కుంభకోణం జరిగిందని వివరించారు. మున్సిపాలిటీలకు వచ్చే నిధుల్లో ప్రతి పైసా కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్నవేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో రహదారులన్నీ అధ్వానంగా మారాయని.. నిత్యం రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది మరణిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో క్రైమ్ విపరీతంగా పెరిగిపోయిందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలం అయిందన్నారు. డ్రగ్స్‌కు కేంద్రంగా తెలంగాణ మారిపోయిందంటూ మండిపడ్డారు. హిందూ దేవాలయాలపై దాడులు పెరుగుతున్నాయన్నారు. చివరకు దేవాలయాల భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మారుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. కమిషన్, కాంట్రాక్ట్, కరప్షన్ ప్రభుత్వమని అభివర్ణించారు. ఇది 40 పర్సెంట్ కమిషన్ ప్రభుత్వమని వ్యంగ్యంగా అన్నారు. తమ ఫోన్లు ట్యాపింగ్ చేసి.. తమపైనే కేసులు పెట్టారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ చేయవలసిన అవసరం ఎందుకొచ్చిందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. తొలుత బీజేపీ నేతల ఫోన్లనే ట్యాపింగ్ చేశారని గుర్తు చేశారు. సేవ్ తెలంగాణ.. ఓట్ బీజేపీ నినాదంతో ప్రజల్లోకి వెళ్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రజలు ఆలోచించాలని, గతంలో రెండు పార్టీలకు అవకాశం ఇచ్చారని.. ఒకసారి బీజేపీకి కూడా అవకాశం ఇవ్వండంటూ టీ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు విజ్ఞప్తి చేశారు.

# సర్పంచ్ ఎన్నిక కోసం... కన్నకూతురు బలి

### ముగ్గురు సంతానం నిబంధనతో ఒకరిని చంపేసిన తండ్రి

### బాలిక హత్యను ఛేదించిన నిజామాబాద్ పోలీసులు

**నిజామాబాద్,ఫిబ్రవరి 02 :** పంచాయితీ ఎన్నికల కోసం ఓ తండ్రి కన్నకూతురునే బలితీసుకున్నాడు. కంటికి రెప్పలా చూసుకోవాల్సిన కన్న తండ్రి తన స్వార్థం కోసం అభం శుభం తెలియని ఆరేళ్ల కూతురిని హత్య చేసిన సంఘటన కలకలం రేపుతోంది. ఈ సంఘటన నిజామాబాద్‌లో వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్ర నాందేడ్ జిల్లా ముఖేడ్ తాలూకా కేరూర్‌కు చెందిన పాండురంగ, త్వరలో జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయడానికి సన్నాహాలు చేసుకుంటు న్నాడు. అయితే, ముగ్గురు పిల్లలు ఉంటే పోటీకి అనర్హత ఉందని పాండురంగ దారుణమైన నిర్ణయం తీసుకున్నాడు. తన ఆరేళ్ల పెద్ద కూతురు ప్రాచీని బైక్‌పై తీసుకొచ్చి నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం ఎఆర్‌పి శివారులో కాలువలో పడేసి చంపేశాడు. కెనాల్‌లో మృతదేహాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పాప మృతదేహాన్ని బయటకు తీసి.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో కన్న తండ్రే హంతకుడని తేలింది. పాండురంగ్‌తో పాటు అతనికి సహకరించిన గణెళిష్ షిండేను అరెస్ట్ చేశారు. బాలికను తీసుకువచ్చేందుకు ఉపయోగించిన బైక్, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు నిజామాబాద్ సీపీ సాయి చైతన్య తెలిపారు. ఈ కేసులో మృతురాలు తండ్రి పాండురంగతో పాటు కేరూరు సర్పంచ్ గణెళిష్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.



# తిరుమల లడ్డూపై ఎందుకు మాట్లాడరు

(మొదటి పేజీ తరువాయి)
కార్యాలయంలో జరిగిన ఈ కీలక సమావేశంలో పవన్ కళ్యాణ్.. పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, పీఏసీ సభ్యుల తీరుపై ఘాటుగా స్పందించారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై ఇంత జరుగుతున్నా ఒక్కరూ ఎందుకు మాట్లాడటం లేదన్నారు. అన్నింటికీ నేనే సమాధానం చెప్పాలా అన్నారు. అలాంటప్పుడు మీరు ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా ఎందుకు ఉన్నట్టు అని పవన్ ప్రశ్నించారు.వైసీపీ నేతలు వ్యక్తిగత దూషణలకు దిగుతారని, అప్రమత్తంగా ఉండి వారి కుతంత్రాలను తిప్పికొట్టాలని సూచించారు. నేతల వ్యక్తిగత వ్యవహారాల వల్ల పార్టీకి నష్టం కలగకూడదని, సిద్ధాంత పరంగా, సబ్జెక్ట్ పరంగా మాత్రమే మాట్లాడాలని స్పష్టం చేశారు. సమావేశం అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ పార్టీ భవిష్యత్ కార్యాచరణను వివరించారు. తిరుమల లడ్డూ అపవిత్రత, కేంద్ర బడ్జెట్ అంశాలపై సుదీర్ఘంగా చర్చించి తీర్మానాలు చేశామని వెల్లడించారు. జగన్ హయాంలో శ్రీవారి సొమ్ము రూ. 233 కోట్లు కొల్లగొట్టారని ఆరోపించారు.

మార్చి 14 నపార్టీ ఆవిర్భావ దినోత్సవం లోపు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. 32 మందితో క్రమశిక్షణ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు, అలాగే పొలిటికల్ కమిటీని పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు. పార్టీ నేత, ఎమ్మెల్యేఆరవ వివాదంపై చర్చించామని, కమిటీ రిపోర్ట్ ఆధారంగా కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

# సిట్ చీఫ్ సజ్జన్నార్ వ్యాఖ్యలు సరికాదు

(మొదటి పేజీ తరువాయి)
అనుగుణంగా ఉందో లేదో న్యాయస్థానమే నిర్ణయించాల్సి ఉంటుందని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కానీ కేసీఆర్ సిట్ విచారణ పూర్తయ్యిందని చేసిన అధికారిక ప్రకటనలోనే అక్రమమం అని తేల్చడం సరికాదని అన్నారు. సిట్ చీఫ్ సజ్జనార్ వ్యాఖ్యలు దర్యాప్తు ఫలితంపై ముందస్తు అభిప్రాయంతో ఉన్నట్లు కనిపిస్తున్నాయని హరీశ్‌రావు తెలిపారు. ఇది ఆలిండియా సర్వీసెస్ (కండక్ట్) రూల్స్ 1968కు విరుద్ధమని అన్నారు. మాజీ సీఎం, ప్రతిపక్ష నాయకుడికి సంబంధించి రాజకీయంగా సున్నితమైన అంశంలో ఇలాంటి వ్యాఖ్యలు రావడం ద్వారా దర్యాప్తులో నిష్పక్షపాతత్వంపై అనుమానాలను కలిగిస్తున్నాయని తెలిపారు. విచారణకు ముందే తప్పు జరిగిందనే భావన కలిగించేలా చేసిన ప్రకటనలు ప్రజలకు న్యాయవ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని అన్నారు. పోలీస్ కమ్యూనికేషన్లను రాజకీయ కథనాలను బలపరిచేందుకు ఉపయోగించరాదని స్పష్టం చేశారు. దర్యాప్తు సంస్థలు స్వతంత్రంగా, వృత్తిపరంగా చట్ట పరిధిలోకి లోబడే పనిచేయాలని హరీశ్‌రావు సూచించారు. పోలీసుల ప్రకటనల ద్వారా కాకుండా తీర్పులను కోర్టులు ఇవ్వాలని అన్నారు. రాజ్యాంగ పరిమితులను దర్యాప్తు సంస్థలు విస్మరిస్తే ప్రజాస్వామ్యం నిలవదని హెచ్చరించారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్‌ను సిట్ చీఫ్ ఎందుకు గుర్తించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో హరీష్‌రావు ఒక పోస్టు పెట్టారు. పోలీసులకు దర్యాప్తు బాధ్యత మాత్రమే అప్పగించబడిందని, విచారణ దశలో ఏదైనా చర్యను చట్టవిరుద్ధమని ప్రకటించడానికి పోలీసులు న్యాయమూర్తులో లేదా న్యాయనిర్ణేతలో కాదని పేర్కొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ దుశ్చర్యలు బయటపడాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)
కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. చట్టం తన పని తాను చేస్తుందని స్పష్టం చేశారు. భార్యాభర్తల సంభాషణలు వినే దుశ్చర్యకు పాల్పడితే విచారణ జరపాలా వద్దా అని ప్రశ్నించారు. తప్పుచేసి మాపైనే అభియోగాలు మోపుతున్నారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎవరి మీదా కక్ష సాధింపు ఆలోచన లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రాష్ట్రానికి చెడ్డపేరు తెచ్చిందన్నారు. సాధారణంగా ఉగ్రవాదులు, ఆటంకవాదుల ఫోన్లను ట్యాప్ చేస్తారని.. కానీ ఇక్కడ నాయకులు, జడ్జిలు, వ్యాపారవేత్తల ఫోన్లనే ట్యాప్ చేశారని చెప్పారు. ఆధారాలు లభించిన నేపథ్యంలో విచారణ జరుగుతోందని తెలిపారు.ఫోన్ ట్యాపింగ్ ఎవరు చేశారు? ఎందుకు చేశారో.? తేల్చాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. బీజేపీ నేతలు బండి సంజయ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ధర్మపురి అర్వింద్ ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ చేయాలని డిమాండ్ చేశారని ప్రస్తావించారు. వారి కుటుంబ సభ్యులు ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బీజేపీ నేతలు చెబుతున్నారన్నారు. ఈ నీచానికి ఎవరు ఒడిగట్టారో విచారణ జరిపిస్తున్నామని తెలిపారు. దుశ్చర్యకు పాల్పడ్డవారికి శిక్ష తప్పదని హెచ్చరించారు.

# కెసిఆర్‌కు మద్దతుగా బిఆర్ఎస్ ఆందోళనలు

- కార్యకర్తలకు కెటిఆర్ కృతజ్ఞతలు



**హైదరాబాద్,ఫిబ్రవరి 02 :** ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్‌ను సిట్ విచారణకు పిలువడాన్ని నిరసిస్తూ ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. గ్రామగ్రామాన బీఆర్ఎస్ శ్రేణులు తమ అధినేతకు మద్దతుగా కదం తొక్కారు. కార్యకర్తలు ఎక్కడికక్కడ సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామగ్రామాన గర్జించిన కార్యకర్తలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కృతజ్ఞతలు తెలియజేశారు. 'నిన్న ఉదయం నుంచే గ్రామగ్రామాన గర్జించిన మా కార్యకర్తలకు, సోషల్ మీడియాలో మద్దతుగా నిలిచిన వారియర్‌లకు, ప్రతి పట్టణంలో కదంతొక్కి మోటర్ సైకిల్ ర్యాలీలు, రాస్తారోకోలు, ధర్నాలు, నిరసనలతో హోరెత్తించి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేలా గొప్పగా పోరాడిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు' అని కేటీఆర్ తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు.

# మోదీ నాకు గొప్ప స్నేహితుడు.. భారత్‌పై ప్రతీకార టారీఫ్‌లు తగ్గిస్తున్నా..!

(మొదటి పేజీ తరువాయి)
మోడీతో మాట్లాడినట్టు పేర్కొన్న అమెరికా అధినేత మోడీ తనకు గొప్ప స్నేహితుడని అన్నారు. అంతేకాదు ఇండియాపై ప్రతీకార టారీఫ్‌లను 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తున్నాని వెల్లడించారు. గత కొన్నిరోజులుగా భారత్‌పై పగబట్టినట్టు ప్రవర్తించిన డొనాల్డ్ ట్రంప్ దారికొచ్చారు. అమెరికాను కాదని రష్యా, యూరోపియన్ యూనియన్‌తో ద్వైపాక్షిక సంబంధాలు, ఆర్థిక కార్యకలాపాలపై దృష్టి సారించిన ఇండియాను వదులుకోవద్దని భావించిన ఆయన మనసు మార్చుకున్నారు.

# భారత్ సరిహద్దుల్లోకి చైనా చొరబాట్లు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 02 :**భారత సరిహద్దుల్లోకి చైనా సైన్యం చొరబడుతోందనే మాటలు తాను చెప్పినవి కావని, స్వయంగా ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుంద్ నరవణెళి తన పుస్తకంలో రాసినవేనని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ తెలిపారు. వాస్తవాలు బయటకు రాకూడనే ఉద్దేశంతోనే ఆ పుస్తక ప్రచురణను కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆరోపించారు. జాతీయ భద్రతకు సంబంధించిన విషయాలు చెబుతాననే భయంతోనే లోక్‌సభలో తన ప్రసంగం మొదట్లోనే అడ్డుకున్నారని చెప్పారు. లోక్‌సభ వాయిదా పడిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, మాజీ ఆర్మీ చీఫ్ పుస్తకం బయటకు వస్తే మన సైన్యాన్ని ప్రభుత్వ నేతలు ఎలా నిరాశపరుస్తున్నరనేది ప్రజలు తెలుసుకుంటారని చెప్పారు.మాజీ ఆర్మీ చీప్ తన దృష్టికోణాన్ని ఎందుకు చెప్పకూడదు? ఆయన ఏమి చెప్పి ఉంటారని ప్రభుత్వం భయపడుతోంది? అని రాహుల్ ప్రశ్నించారు. 'ప్రధాన మంత్రి గురించి, రాజ్‌నాథ్ సింగ్ గురించి పుస్తకంలో స్పష్టంగా రాశారని నేను చెప్పదలచుకున్నాను. ఒక ఆర్టికల్‌లో కూడా ఈ విషయం వచ్చింది. నేను ఆ ఆర్టికల్‌ను ప్రస్తా వించాను. దాంతో నన్ను మాట్లాడకుండా అడ్డుకున్నారు. అసలు విషయాలు బయటకు వస్తాయనే భయమే అందుకు కారణం. మాజీ ఆర్మీ చీఫ్ తన పుస్తకంలో ఏమి రాశారో, ఆయనకు రాజ్‌నాథ్ సింగ్, ప్రధాని మోదీ ఏ ఆదేశాలు ఇచ్చారో, వారి మధ్య జరిగిన సంభాషణలు ఏమిటో సభలో చెప్పాలనుకున్నాను. కానీ రెండు,మూడు లైన్లు మాట్లాడగానే నన్ను ప్రసంగించకుండా అడ్డుకున్నారు' అని రాహుల్ తెలిపారు.

# బుల్లెట్ ట్రైన్ హబ్‌గా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)
కేటాయించామని తెలిపారు. అలాగే మూడు బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులు ఇచ్చామని చెప్పారు. అవి.. హైదరాబాద్ - బెంగళూరు (రెండున్నర గంటల ప్రయాణం..) , హైదరాబాద్ - చెన్నై (2:55 గంటల ప్రయాణం..), హైదరాబాద్ - పుణె (1:45 గంటల ప్రయాణం..) అంటూ సోదాహరణగా వివరించారు. కేంద్ర బడ్జెట్‌ను ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం పార్లమెంట్‌కు సమర్పించారు. ఈ బడ్జెట్‌లో కేటాయింపును ఆయన వివరించారు. బుల్లెట్ ట్రైన్ కారిడార్‌లు అన్నీ ఎలివేటెడ్ కారిడార్‌గా నిర్మిస్తామన్నారు. అందుకు సంబంధించిన పనులను త్వరలో ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఇది సౌత్ ఇండియా డైమండ్ హై స్పీడ్ రైల్వే ప్రాజెక్ట్ అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కంటే అధికంగా తెలంగాణ రాష్ట్రానికి రైల్వే ప్రాజెక్టులకు నిధులు కేటాయించామని ఈ సందర్భంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. అయినా 2026-27 బడ్జెట్‌లో కేంద్రం మొండి చేయి చూపిందంటూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీలోని పలువురు అగ్రనేతలు ఆరోపిస్తున్నారు. అలాంటి వేళ రైల్వే శాఖ ద్వారా తెలంగాణకు జరిగిన బడ్జెట్ కేటాయింపులను ఆ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ సోదాహరణగా వివరించారు.

# మేడారం జాతర విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)
ప్రస్తావించారు. అందుకే అన్ని జాగ్రత్తలు చేపట్టామని వివరించారు. జాతరకు వెళ్తే ఏదో జరుగుతుందని ఓ వర్గం ప్రచారం చేసిందని తెలిపారు. జాతరను తక్కువచేసి చూపాలన్న కుటిల ప్రయత్నం చేశారని ధ్వజమెత్తారు. అయినప్పటికీ జాతరకు జనం తండోపతండాలుగా తరలివచ్చారని చెప్పుకొచ్చారు. మహాజాతర అనంతరం తాను పారిపోయినట్లు కొందరు తప్పుడు ప్రచారం చేశారని ÷ర్ అయ్యారు. తాను పారిపోయేరకం కాదని.. ప్రజల కోసం పంతం నెగ్గించుకునే వ్యక్తినని స్పష్టం చేశారామె. ఆదివాసీల అస్తిత్వం కోసం పరితపించే బిడ్డనని చెప్పారు.

# అడ్డంగా సంపాదించి..అధికార దుర్వినియోగం చేసి వేలకోట్లు కూడాబెడితే ప్రశ్నించవద్దా...?

(మొదటి పేజీ తరువాయి)
పేదలకు పంచి ఆదర్శంగా నిలిచారు. స్వేచ్ఛను హరించి, హక్కులకు భంగం కలిగిస్తే తిరుగుబాటు వస్తుంది. ప్రజల తిరుగుబాటు సాయుధ పోరాటంగా మారుతుందని ఆయన చాటి చెప్పారు. 60 ఏళ్లు వచ్చేసరికి రాజకీయ పదవీ విరమణ చేసిన గొప్ప నాయకుడు రావి నారాయణరెడ్డి. ప్రజల నుంచి తిరస్కారం పొందినా.. నేటి నేతలకు పదవీ వ్యామోహం పోవడం లేదు. రావి నారాయణ రెడ్డి నేషనల్ అవార్డు పొందడం ఎంతో గొప్పదిగా భావిస్తానని అవార్డు గ్రహీత జస్టిస్ సుదర్శన్ రెడ్డి అన్నారు. రావి నారాయణ రెడ్డి నిత్య చైతన్య స్ఫూర్తి అని కొనియాడారు. సొంత ఆస్తులను ప్రజలకు పంచిన మహానుభావుడని ప్రశంసించారు.

# కులం కాదు..గుణం చూసి ఓటేయండి

(మొదటి పేజీ తరువాయి)
తరఫున మంచి అభ్యర్థులు ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై పోటీ చేస్తున్నారని కవిత పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో సోమవారం మీడియాతో కవిత మాట్లాడారు. మాజీ మంత్రి కేటీఆర్ టార్గెట్‌గా విమర్శలు చేశారు. మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎవరు నిలబడ్డ కారు గుర్తుపై ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారని ప్రస్తావించారు. చెడ్డ వాళ్లకి ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారా అని ప్రశ్నించారు. కేటీఆర్ మాటలు నియంతృత్వం, రాచరికపు పోకడలకు నిదర్శనమని విమర్శించారు. రేవంత్‌రెడ్డితో హరీశ్‌రావు కుమ్మక్కు అయి.. నాటకాలాడుతున్నారని కవిత విమర్శలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో ఫెయిర్‌గా విచారణ జరగాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై కేసీఆర్‌ని సిట్ విచారణకు పిలిచిందని ప్రస్తావించారు. ఈ కేసులో సిట్ విచారణకు పిలిస్తే ఎవరైనా పోక తప్పదని కవిత స్పష్టం చేశారు. కేందప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు మోదీ సర్కార్ అన్యాయం చేసిందని కవిత విమర్శలు చేశారు. హైదరాబాద్‌లో వరుసగా అగ్నిప్రమాదాలు జరుగుతున్న ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రశ్నించారు. గంజాయి ముఠా దాడులకు పాల్పడుతున్న కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి హార్వర్డ్ యూనివర్సిటీ ఫీజు సొంతంగా కట్టుకున్నారా..? ప్రభుత్వ సొమ్ముతో కట్టారా అని ప్రశ్నించారు.రేవంత్‌రెడ్డి ఈ విషయంపై ప్రజలకు సమాధానం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ వెళ్లి ఎన్ని ఏంఓయూలు చేసుకున్నారని నిలదీశారు. ఫేక్ కంపెనీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఓయూలు చేసుకుందని ఆక్షేపించారు. కాంగ్రెస్ ఫేక్ ఎంఓయూలపై యువత దృష్టి పెట్టాలని సూచించారు. ఫేక్ ఏంఓయూలపై జాగృతి పోరాటం చేస్తుందని కవిత పేర్కొన్నారు.

# మాయమాటలకు నిన్న బిఆర్ఎస్‌లోకి, సొంత గూటికి నేడు కాంగ్రెస్‌లోకి చేరిన దశ్రు తండా ప్రజలు..

- దశ్రు తండాలో బిఆర్ఎస్ కథం ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్న 30 కుటుంబాలు



వార్త పత్రిక :-తొర్రూరు :మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణం 13వ వార్డు పరిధిలోని దశ్రు తండాకు చెందిన ప్రముఖ నాయకులు భూక్య దశ్రు నాయక్, భూక్య భాస్కర్ నాయక్, భూక్య యాకూబ్ నాయక్ లతో పాటు సుమారు 30 కుటుంబాలు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని అధికా రిక ంగా పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన వారికి ఝాన్సీ రాజేందర్ రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ విధా నాలు, నాయకత్వంపై విశ్వాసంతోనే తాము తిరిగి సొంత గూటైన కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు దశ్రు తండా ప్రజలు తెలి పారు.ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. నిన్న మాజీ మాయమాటలు చెప్పి మా కాంగ్రెస్ పార్టీ నాయకులను బిఆర్ఎస్ పార్టీలోకి చేర్చుకున్నారని, అయితే వాస్తవాలు గ్రహించిన నాయకులు ఈరోజు తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని పేర్కొన్నారు.ఇష్టం లేకున్నా బిఆర్ఎస్ కండువాలు కప్పించారని, కానీ ఈరోజు మాత్రం అందరూ స్వచ్ఛందంగా, పూర్తి ఇష్టంతోనే కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకున్నారని వాసు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీనే ప్రజల పార్టీ అని, దశ్రు తండా ప్రజలు మరోసారి అది నిరూపించారని వారు అన్నారు. దశ్రు తండాలో బిఆర్ఎస్‌కు ప్రజాధారం పూర్తిగా కోల్పోయిందని, కాంగ్రెస్ పార్టీ బలం రోజురోజుకు పెరుగుతోందని ఈ చేరికలు స్పష్టంగా తెలియజేస్తున్నాయని ఝాన్సీ రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అభ్యర్థి బసనబోయిన ఐలమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని నూతనంగా పార్టీలో చేరిన వారిని ఘనంగా స్వాగతించారు..

# రైతులకు స్థిర ఆదాయానికి సమీకృత వ్యవసాయం ఉత్తమ మార్గం

**: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**





వార్తాపత్రిక: భద్రాద్రి కొత్తగూడెం :రైతులకు స్థిరమైన, నిరంతర ఆదాయం సాధించేందుకు సమీకృత వ్యవసాయ విధానం ఉత్తమ మార్గమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని లోతువాగు గ్రామంలో రైతు పడిగా ప్రశాంత్ ఏర్పాటు చేసిన సమీకృత వ్యవసాయ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో అమలు చేస్తున్న సమీకృత, ఆధునిక వ్యవసాయ పద్ధతులను ఆయన పరిశీలించారు.ఈ సమీకృత వ్యవసాయ కేంద్రంలో ఆకుకూరలు, మునగతో పాటు వివిధ రకాల పండ్ల మొక్కలను పూర్తిగా డ్రిప్ ఇరిగేషన్ విధానంలో సాగు చేస్తున్న తీరును కలెక్టర్ ప్రశంసించారు. నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ అధిక దిగుబడులు సాధిస్తున్నందుకు రైతు పడిగ ప్రశాంత్‌ను అభి నందించారు. అలాగే యూనిట్‌లో కొనసాగుతున్న కొర్రమీను చేపల పెంపకం, మేకల పెంపకం, బ్యాక్‌యార్డ్ మదర్ యూనిట్, డక్స్ యూనిట్‌లను కూడా పరిశీలించి, వాటి నిర్వహణపై రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ తరహా సమీకృత వ్యవసాయ యూనిట్లు జిల్లాలోని ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తాయని కలెక్టర్ అన్నారు. అనంతరం మైలవరం గ్రామంలో రైతు మాడె కృష్ణవేణి ఏర్పాటు చేసిన కౌజు పిట్టల యూనిట్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ యూనిట్‌ను కేవలం రూ. 25, వేల తక్కువ పెట్టుబడితో షెడ్ నిర్మాణం, ఫెన్సింగ్, కౌజు పిల్లలు, ఫీడ్ అవసరమైన పరికరాలతో ఏర్పాటు చేసిన విధానాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. తక్కువ పెట్టుబడితో గ్రామీణ మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ఈ యూనిట్లను జిల్లాలో విస్తృతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని , జిల్లాలో ఈ విధంగా 500 కౌజు పిట్టల యూనిట్లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశి ంచారు.అలాగే మైలవరశీ గ్రామానికి చెందిన యువ రైతు కుంజా సందీప్ అమలు చేస్తున్న ప్రకృతి సేంద్రియ వ్యవసాయ విధానాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. అనేక రకాల సమీకృత పంటల సాగుతో పాటు జీవామృతం, పంచగవ్య వంటి సేంద్రియ ఎరువుల తయారీ యూనిట్లను పరిశీలించి, సేంద్రియ వ్యవసాయం ద్వారా నేల సారవంతత పెరిగి, సాగు ఖర్చులు తగ్గడంతో పాటు రైతులకు దీర్ఘకాలిక లాభాలు సాధ్యమవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా యువ రైతు కుంజా సందీప్‌ను కలెక్టర్ అభినందిస్తూ, సేంద్రియ సాగును మరింత విస్తృతంగా చేపట్టాలని పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ గ్రామంలోని యువ రైతులకు సమీకృత వ్యవ సాయంపై అవగాహన కల్పించేందుకు సుజాతనగర్‌లోని రవి హైబ్రిడ్ సీడ్స్ కేంద్రాన్ని సందర్శించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, సమీకృత వ్యవసాయ విధానం రైతులకు స్థిరమైన, నిరంతర ఆదాయాన్ని అందించే ఉత్తమ మార్గమని తెలిపారు. ఒకే వ్యవసాయ క్షేత్రంలో పంటల సాగుతో పాటు పశుపోషణ, పక్షుల పెంపకం, చేపల పెంపకం వంటి అను బంధ కార్యకలాపాలను సమన్వయంతో చేపట్టడం వల్ల సాగులోని ప్రమాదాలు తగ్గి లాభాలు పెరుగుతాయని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక సాగునీటి పద్ధతుల వినియోగంతో నీటి వృథా తగ్గి దిగుబడులు మెరుగుపడతాయని అన్నారు. తక్కువ పెట్టుబడితో కౌజు పిట్టల యూనిట్లు, బ్యాక్‌యార్డ్ యూనిట్లు, సేంద్రియ వ్యవసాయం వంటి కార్యక్రమాలు గ్రామీణ యువత, మహిళలకు మంచి ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని తెలిపారు. జిల్లాలో ఈ తరహా మోడల్ యూనిట్లను విస్తృతంగా ఏర్పాటు చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకయ్య, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం: ఐటిడిఏ పిఓపి రాహుల్





వార్తాపత్రిక: భద్రాది కొత్తగూడెం :గిరిజన దర్బార్ లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివిధ సమస్యలపై అర్జీలు సమర్పించడానికి వచ్చే గిరిజన కుటుంబాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకు ంటున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో వివిధ సమస్యల గురించి విన్నవించడానికి వచ్చిన గిరిజనుల నుండి యూనిట్ అధికారుల సమక్షంలో ఆయన అర్జీలు స్వీకరించి, ఐటీడీఏ పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. ఈరోజు గిరిజన దర్బార్ కు ఎక్కువ శాతం గిరిజనులు పోడు భూముల పట్టాల కొరకు, గిరి వికాసం ద్వారా సబ్సిడీపై కరెంటు, బోరు, మోటార్ల కొరకు, పోడు భూముల పట్టాలు ఆన్లైన్ చేయించుట కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఆర్థిక వెసులుబాటు కల్పించుట కొరకు, అలాగే భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు ,గిరిజన గ్రామాలలో వ్యవసాయం చేసుకోవడానికి బోరు, మోటార్లు ఇప్పించుట కొరకు, మారుమూల ప్రాంత గిరిజన గ్రామాలకు వెళ్లడానికి రోడ్డు సౌకర్యం, కరెంటు ఇప్పించుట కొరకు, నూతనంగా మత్స్య సొసైటీలు ఏర్పాటు కొరకు, వితంతు, ఒంటరి మహిళ, ఆసరా పెన్షన్లు ఇప్పించుట కొరకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో జీవనోపాధి పెంపొందించు కోవడానికి వ్యక్తిగత శిక్షణలు ఇప్పించుట కొరకు, అలాగే దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం అందించుట కొరకు, ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపులో జరిగిన తప్పులను సరిదిద్దుట కొరకు గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు.జూలూరుపాడు మండలం గురువాగు తండా గ్రామానికి చెందిన తులసి సోలార్ విద్యు త్ కనెక్షన్ బోరు మోటారు ఇప్పించుట కొరకు, అశ్వాపురం మండలం మామిళ్ళ వాయి గ్రామానికి చెందిన గిరిజనులు పోడు భూములలో సోలార్ విద్యుత్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, పెనుబల్లి మండలం విఎంబంజర గ్రామానికి చెందిన లక్ష్మీ, పినపాక మండలం తొగూడెం గ్రామానికి చెందిన పాపమ్మ భూ సమస్యలు పరిష్కరించుట కొరకు, ములకలపల్లి మండలం సీతయ్య గూడెం గ్రామానికి చెందిన సాలమ్మ ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించుట కొరకు, సత్తుపల్లి మండలం కాకరపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ పోడు పట్టాలు ఇప్పించుట కొరకు, ఏంకూరు మండలం రఘునాథపాలెం గ్రామానికి చెందిన రాధా వ్యవసాయ బోరు మోటర్ ఇప్పించుట కొరకు, చర్ల మండలం సున్నం గుంపు గ్రామానికి చెందిన ఇసుక సొసైటీ మహిళలు ఇసుక సొసైటీ కి సంబంధించిన సమస్యలు పరిష్కరించుట కొరకు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్ర మంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఈఈ ట్రైబల్ వెల్ఫే ర్ మధుకర్, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఏపీఓ పవర్ వేణు,ఎస్ డిసి ఉదయ్ కుమార్, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, ఏ డి ఎం హెచ్ ఓ సైదులు, ఏవో సున్నం రాం బాబు, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏ పీ ఓ పవర్ వేణు, పి వి టి జి అధికారి గన్య, మేనేజర్ ఆదినా రాయణ ,ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, జేడియం హరికృష్ణ, ఎల్ టి ఆర్ డి టి నాగేశ్వరరావు, హౌసింగ్ ఏఈ హేమంత్, ఇతర విభాగాలకు చెందిన సిబ్బంది లింగా నాయక్, మోహన్, భార్గవి, రామ్ కుమార్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం చిన్నారి అక్షయ నృత్యం
## తెలంగాణ కళాజాగృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో




వార్త పత్రిక షాద్ నగర్ ఫిబ్రవరి 02 :చిన్నారి అక్షయ అద్భుతమైన ఆహాభావాలతో, అభినయంతో కమనీయమైన నృత్య ప్రదర్శన చూపకురులను మంత్ర ముగ్దల్లి చేసింది. తెలంగాణ కళా జాగృతి ఫౌండేషన్ అభినందనలతో, ఆదివారం హైదరాబాద్ చిక్కడపల్లి త్యాగరాయ గాన సభలో సాంప్రదాయ తరంగిణి, ఇది మన భారతం ఇది నా కళ కార్యక్రమంలో భాగంగా పట్టణానికి చెందిన నాట్య నివేదాలయం కూచిపూడి నృత్య గురువు భార్గవి శిష్యురాలు చిన్నారి అక్షయ ఒక పరి ఒక పరి వయ్యారమే అంటూ కూచిపూడి నృత్య ప్రదర్శన చూపకురులను ఎంతగానో ఆకట్టుకుంది. అలాగే తేజశ్రీ, నందిత, ఆరాధ్య, ప్రణవి, ఆధ్యా రెడ్డి, గీత, శివాన్షిక, కాత్యాయిని నృత్య ప్రదర్శనలు కూచిపూడి ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతున్న 15 సంవత్సరాల లోపు చిన్నారి సంగీత, నృత్య కళాకారులకు 77వ రిపబ్లిక్ డే – 77 మంది కళాకారులకు జై జవాన్ అవార్డులతో పాటు, ప్రశంసా పత్రాలను అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నృత్య గురువు భార్గవి మాట్లాడుతూ... సంప్రదాయమైన కూచిపూడి నృత్య కళ వల్ల చిన్నారులు సమాజంలో మంచి ఒరవడితో ఎదుగుతానని అన్నారు. చిన్నారుల కోసం ప్రత్యేక శ్రద్ధను వహించి శ్రమిస్తున్న తల్లిదండ్రులను వారు అభినందించారు.

## కాలనీ సమస్యలు పరిష్కరించాలని వినతి



వార్త పత్రిక, గండిపేట్: బండ్లగూడా జాగీర్ నగరపాలక సంస్థ పరిధిలోని 18వ వార్డు (ప్రస్తుతం 122వ వార్డు) లో ఉన్న ధాత్రి సోగ్నారె లే అవుట్ లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారంనాడు ఏర్పాటుచేసిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ కి వినతిపత్రం సమర్పించారు. వీధి దీపాలకు సంబంధించి తుప్పు పట్టిన పాత ఇనుప విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చెయ్యాలని, పార్కుల నిమిత్తం నిధులు కేటాయించి అభివృద్ధి చెయ్యాలని, కాలనీలో గల ప్రధాన రహదారిని అనుసంధానిస్తూ 12 మట్టిరోడ్లు ఉన్నాయని, వాటికి సిమెంటు రోడ్లు వేయించాలని ఆ వినతిపత్రంలో కోరారు. కాలనీలో వీధికుక్కల బెడద చాలా ఎక్కువగా ఉందనీ, వీధుల్లోకి రావాలంటే ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని, రాత్రివేళల్లో ప్రజలకు నిద్రలేకుండా చేస్తున్నాయని, సత్వరమే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శివ రామిరెడ్డి, ఉపాధ్యక్షులు వి. భాస్కరరెడ్డి, ప్రధాన కార్యదర్శి,
శ్రమశక్తి అవార్డు గ్రహీత కొండ ఆన ందరెడ్డి, సంయుక్త కార్యదర్శి, కె. జగన్నాథ స్వామి, కోశాధికారి కొంపెల్ల కామేశ్వరరావు, క ర్నాటి చంద్రశేఖరరెడ్డి, కొత్త రాజవర్ధన్ రెడ్డి, నరసింహారెడ్డి, హరి ఓం, భార్గవ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ కమిషనర్ను కలిసిన కాంగ్రెస్ నాయకులు..



వార్తాపత్రిక గండిపేట్: బండ్లగూడ జాగిర్ లోని 123 డివిజన్ పరిధిలో ఉన్న పలు కాలోని లలో సమస్యలను డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామని బండ్లగూడ జాగిర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి తెలిపారు"వారు మాట్లాడుతూ, స్పీడ్ బ్రేకర్ల గురించి. స్ట్రీట్ లైట్లు గురించి. చిన్న చిన్న మరమత్తు రోడ్లు గురించి. డ్రైనేజ్ సమస్య గురించి . ఎలక్ట్రిసిటీ ప్రాబ్లమ్స్ గురించి, పలు దేవాలయ సమీపంలో చెత్త క్లీనింగ్ చేపట్టాలని పిచ్చి మొక్కలు పెరగడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని,వివరించడం జరిగింది, గవర్నమెంట్ స్కూల్ పరిసరాలు చుట్టూ పిచ్చి మొక్కలు చాలా పెరిగినందుకు అక్కడ ఉన్న పిచ్చి మొక్కల్లో పాములు తిరగడం వల్ల విద్యార్థులకు ఇబ్బందిగా ఉన్నందుకు చుట్టుపక్కల ఉన్న పరిసరాలను శుభ్రం చేపించడానికి కోరడం జరిగింది, డిప్యూటీ కమిషనర్ వెంటనే స్పందించి" రేపు గవర్నమెంట్ స్కూల్ ని సందర్శిస్తారని చెప్పడం జరిగిందన్నారు, ఇప్పుడు వచ్చే ఎండాకాలం పలు డివిజన్లో ఉన్న ప్రజలకు వాటర్ ఎవీజో సమస్య రాకుండా ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు, కమిషనర్ను కలసి వినతి పత్రం ఇచ్చిన వారిలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు దప్పు నవీన్, మాజీ కార్పొరేటర్ శ్రీలత సురేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## గౌని చెరువు పూడ్చివేతను కాపాడిన స్థానికులు



వార్త పత్రిక, గండిపేట: గండిపేట్ మండలంలో ని వట్టినాగులపల్లి లో గల గౌనీ చెరువు నీ కొందరు వ్యక్తులు టిప్పర్లతో మట్టి బోసి ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్న క్రమంలో స్థానిక వట్టినాగులపల్లి గ్రామస్తులు వెంటనే గండిపేట తహసిల్దార్ కి మరియు హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు సమాచారం ఇచ్చిన వెంబడే"గౌనీ చెరువు నీ హైడ్రా డిపార్ట్మెంట్ సందర్శించడం జరిగింది, అక్కడ మట్టి పోషణ టిప్పర్లపై, పోయించిన వారిపై, చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వినతిపత్రం అందించారు, రెండు రోజుల్లో, మట్టి ఊహించిన వారిపై, టిప్పర్లపై, చర్య తీసుకుంటామని, హైడ్రా డిపార్ట్మెంట్ సభ్యులు తెలియపరిచారు, ఈ కార్యక్రమంలో వట్టినావులపల్లి గ్రామస్తులు, బాలరాజ్, మల్లేష్, దర్శన్,
అరుణ్ ముదిరాజ్, శీను తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ తో దేశ సర్వతోముఖ అభివృద్ధి ప్రపంచ స్థాయిలో మన భారత దేశం ఉన్నది



**ములుగు జిల్లా వార్త ప్రతీక (ప్రతినిధి) :** ఒక ప్రగతి పథంలో నడవడానికి అవసరమయ్యే ప్రణాళిక బడ్జెట్ . ఇది దేశ భవిష్యత్తును నిర్వహించడానికి ఉపయోగపడే గొప్ప ప్రణాళిక ఈ ప్రణాళిక ఎంత పటిష్టంగా ఉంటే ఆ దేశం అభివృద్ధి చెందడానికి అంతగా అవకాశం ఉంటుంది అలాంటి బడ్జెట్ను నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టడం జరిగింది మొత్తం బడ్జెట్ 53 లక్షల 47 వేల 315 కోట్లతో ప్రవేశపెట్టడం జరిగింది. మన భారతదేశం గ్రామీణ భారతంగా ప్రసిద్ధి చెందింది ఇక్కడ దేశ ప్రగతికి పల్లెటూర్లే పట్టుబొమ్మలుగా ఊతనిస్తూ వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితులు ఉన్న భారతదేశానికి దానికి అనువైన బడ్జెట్ ని ప్రవేశపెట్టడం జరిగింది.

వ్యవసాయ రంగానికి 1,62,671 కోట్లను ప్రకటించడం జరిగింది అలాగే గ్రామీణాభివృద్ధికి 2,73,108కోట్లు కేటాయించడం జరిగింది అలాగే విద్య కొరకు 1,39,289, ఆరోగ్య రంగానికి 1,4,599 కోట్లు కేటాయింపులు జరిగినవి ఐటి టెలికం కు 74,560 కేటాయించారు. ఇంధనముకు 109,029 కోట్లను ప్రవేశపెట్టారు సాంఘిక సంక్షేమానికి 62,362 కోట్లు శాస్త్రీయ విభాగాలకు 55,756 కోట్లు ప్రవేశపెట్టారు ఈ కీలక రంగాలలో కేటాయింపులు దేశ

## మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల ఆశీస్సులతో మహా జాతర భారీ విజయవంతం

- ప్రపంచములోనే అబ్బురపడేలా మేడారంలో ఏర్పాట్లు చేశారు



**ములుగు జిల్లా(వార్త పత్రిక (ప్రతినిధి) :** చరిత్రను కళ్లకు కట్టేలా పూర్తయిన పునరుద్ధరణ పనులు అన్ని తానై ఒంటి చేత్తో జాతరను విజయవంతం చేసిన మంత్రివర్యులు ధనసరి సీతక్క

సహకరించిన భక్తులకు, అన్ని శాఖాల అధికారులకు కృతజ్ఞతలు, ధన్యవాదముల బొల్లు దేవేందర్ ముదిరాజ్ తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాడ్వాయి మండలములోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మీడియా సమావేశం తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి మాట్లాడుతూ ఆసియా ఖండం లోనే అతిపెద్ద ఆదివాసీ గిరిజన జాతర తెలంగాణ కుంభమేలగా పేరుగాంచిన ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం నందు ఆదివాసీ సాంప్రాదాయలతో భక్తి శ్రద్దలతో జనవరి 28 వ తారీకు నుండి 31 వ తారీకు వరకు జరిగిన సమ్మక్క - సారలమ్మ ల జాతరలో ఎటువంటి అవాంచనియా సంఘటనలు జరగకుండా అన్ని శాఖల అధ


## నూతన మస్జీద్ ప్రారంభం



**దుబ్బాక, వార్త పత్రిక:** దాతల సహాయం తో నూతనంగా నిర్మించిన మజీద్ తిమ్మాపూర్ లో అట్ట హాసంగా ప్రారంభించారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం తిమ్మాపూర్ లో సుమారు కోటి రూపాయలతో దాతల సహకారంతో నూతన మసీదును హైదరాబాద్ వారు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... తిమ్మాపూర్ లో పాత మజీద్ శిథిలావస్థకు చేరడంతో దాని స్థానంలో దాతలు సుమారు కోటి రూపాయల వ్యయంతో నిర్మించినట్లు తెలిపారు. హిందూ- ముస్లిం ఒకటే నని సహకరించిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు మస్జీద్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ హక్కులను కాపాడుకోవడానికి పోరాడుదాం

- వివిజి రాంజీ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న



**వార్త ప్రతిక:-మరిపెడ :** ఎన్ని ఏళ్లుగా పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి దాని స్థానం విబిజీ రాంజీ చట్టాన్ని తీసుకురావటాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఫిబ్రవరి 2 సోమవారం రోజున మరిపెడ మండల కేంద్రంలో గాంధీ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేశారు అనంతరం రాజన్న మాట్లాడుతూ ఫిబ్రవరి 1న కేంద్ర బిజెపి ప్రభుత్వం పెట్టిన బడ్జెట్ కార్మిక కర్షక వ్యవసాయ కార్మికులకు మధ్యతరగవర్గానికి బడ్జెట్లో నిధులకు కోత విధించడం కార్పొరేట్లకు పెట్టుబడిదారులకు భూస్వాములకు అనుకూలమైన విధానాలు బిజెపి కేంద్ర ప్రభుత్వం అవలం ఇస్తుందని రాజన్న మండిపడ్డారు విద్యుత్ సవరణ చట్టం లేబర్ కోడులు రద్దు అయ్యేంతవరకు ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సంఘం మండల నాయకులు దొంతు సోమన్న తగిళ్ళ సత్యం అలవాలయాకమ్మ బాణాల శైలజ తమ్మర బోయిన శాంతమ్మ కొమురబిక్షం జాటోత్ సర్వం బుజ్జి లింగ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ప్రారంభమైన ఆన్లైన్ యూరియా బుకింగ్ కొనుగోళ్లు

- ఇప్పటికే 16 జిల్లాల్లో యాప్ విజయవంతం
- రంగారెడ్డి జిల్లాలో ప్రారంభమైన యూరియా బుకింగ్
- ఫెర్టిలైజర్ యాప్ గూగుల్ ప్లే స్టోర్ లో అందుబాటులో
- బుక్ చేసిన 24 గంటల్లో యూరియా కొనుగోలు
- యూరియా ఎరువుల పంపిణీలో మరింత పారదర్శకత
- ఇక నుండి రైతులు క్యూ లైన్ లో నిలబడాల్సిన అవసరం లేదు
- మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్




**వార్త పత్రిక షాద్ నగర్ ఫిబ్రవరి02:** ఫరూఖ్ నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా ఫిబ్రవరి రెండవతేది నుంచి యూరియా ఫెర్టిలైజర్ను పూర్తిగా ఆన్లైన్ విధానంలో బుక్ చేసుకునే విధానాన్ని రంగారెడ్డి జిల్లాలో అమలు చేయనున్నట్లు ఫరూఖ్ నగర్ మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్ తెలిపారు. రైతులు ఇకపై ఎరువుల దుకాణాల వద్ద క్యూల్లో నిలబడాల్సిన అవసరం లేకుండా, తమ ఇంటి వద్ద నుంచే స్మార్ట్ఫోన్ ద్వారా ఫర్టిలైజర్ బుకింగ్ యాప్లో యూరియాను బుక్ చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని అన్ని అధీకృత రిటైలర్లు మరియు పిఏసి ఎస్ (ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు) వద్ద ఉన్న యూరియా స్టాక్ను రైతులు యాప్ ద్వారా రియల్టైమ్లో పరిశీలి ంచవచ్చని తెలిపారు. యూరియా సరఫరాను పారదర్శకంగా, సమర్ధవంతంగా నిర్వహించడమే ఈ విధానం ప్రధాన లక్ష్యమని వివరించారు. యూరియా బుకింగ్ యాప్పై రైతులకు తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. రైతులు ముందుగా గూగుల్ ప్లేస్టోర్ లో ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని రైతులు లేదా పౌరులు తమ మొబైల్ నంబర్ను ఉపయోగించి యూరియా బుకింగ్ యాప్లో సులభంగా లాగిన్ కావచ్చు. జిల్లాలోని రిటైలర్ల వారీగా అందుబాటులో ఉన్న యూరియా బ్యాగుల ప్రస్తుత స్టాక్ను ఎవరైనా తనిఖీ చేయవచ్చు. యూరియా బుకింగ్కు పట్టా భూ యజమానులు, ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాదారులు, నాన్-పట్టా/ఎన్ డి ఎస్ రైతులు మరియు కౌలుదారులు మాత్రమే అర్హులు. గుర్తింపు నిర్ధారణ కోసం పిపిబి (పట్టా పాస్బుక్)తో లింక్ అయిన మొబైల్ నంబర్కు ఓటీపీ పంపబడుతుంది. రిటైలర్లు నివేదించిన రియల్టైమ్ స్టాక్ ఆధారంగా రైతులు యూరియా బ్యాగులను బుక్ చేసుకోవచ్చు. బుకింగ్ పూర్తయిన అనంతరం రైతుకు ఒక ప్రత్యేకమైన బుకింగ్ ఐడీ జనరేట్ అవుతుంది. సాగు ట్యాబ్లో నమోదు చేసిన భూమి విస్తీర్ణం ఆధారంగానే యూరియా బ్యాగుల సంఖ్య స్వయంచాలకంగా నిర్ణయించ బడుతుంది. పంపిణీని సమర్ధవంతంగా నిర్వహించేందుకు బుకింగ్లు నిర్దిష్ట విరామాల్లో బహుళ విడతలుగా (స్పెల్స్) విభజించబడతాయి. మండలంలోని ఏదైనా అధీకృత రిటైలర్ లేదా రాజా నుండి బుక్ చేసుకున్న యూరియాను రైతులు కొనుగోలు చేయవచ్చు. కేటాయించిన మొత్తం పరిమాణాన్ని ఒకటి కంటే ఎక్కువ రిటైలర్ల నుండి కూడా పొందవచ్చు.

ఒకసారి సాగు విస్తీర్ణం నమోదు చేసిన తర్వాత దానిని మార్చేందుకు వీలు ఉండదు. యూరియా బుకింగ్ కేవలం 24 గంటలపాటు మాత్రమే యాక్టివ్గా ఉంటుంది. ఆ వ్యవధిలో కొనుగోలు చేయకపోతే, స్టాక్ ఆటోమేటిక్గా సిస్టమ్లోకి విడుదల అవుతుంది. రైతులకు ఏదైనా సహాయ సూచనల కొరకు గ్రామస్థాయిలో జిపివోలు, పంచాయతీ సెక్రటరీలు, వ్యవసాయ విస్తరణ అధికారులను వాలంటీర్లుగా నియమిoచడం జరిగిందని తెలిపారు. ఒకవేళ రైతుకి భూమి పట్టా పాస్ బుక్ ఈ మొబైల్ నెంబర్ లింక్ లేనిచో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద సరి చేసుకోవచ్చని తెలిపారు. రైతులు ఈ ఆన్లైన్ విధానాన్ని సద్వినియోగం చేసుకుని సమయాన్ని ఆదా చేసుకోవాలని, ప్రభుత్వ సూచనలను పాటించాలని మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్ కోరారు.

## తిరుపతమ్మ సమేత గోపయ్య కళ్యాణ మహోత్సవం వైభవంగా

- భక్తి జ్వాలల మధ్య తిరుపతమ్మ సమేత గోపయ్య 21వ కళ్యాణ మహోత్సవం వైభవం







**వార్త పత్రిక, డోర్నకల్ ( ఫిబ్రవరి 2 ) :** డోర్నకల్ మండలంలోని ములకలపల్లి గ్రామంలో తిరుపతమ్మ సమేత గోపయ్య కళ్యాణ మహోత్సవం 21వ వార్షికోత్సవ వేడుకలు భక్తి శ్రద్దల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆలయ కమిటీ, గ్రామ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు సంయుక్తంగా ఈ వేడుకలను నిర్వహించి భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని అందించారు. ప్రత్యేక పూజలు, హోమాలు, వేద మంత్రోచ్చారణల మధ్య కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యతను పెంపొందించడమే కాకుండా సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు దోహదం చేస్తాయి" అని అన్నారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కళ్యాణ మహోత్సవం అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. గ్రామస్తులు, భక్తులు, మహిళలు, యువకులు ఉత్సాహంగా పాల్గొనడంతో ములకలపల్లి గ్రామం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. కార్యక్రమం విజయవంతం కావడంపై ఆలయ కమిటీ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు....

## షాద్నగర్ టౌన్ లెవెల్ చెస్ టోర్నమెంట్ 2026

- ఫిబ్రవరి 8 నా ఇండియన్ హైట్స్ పాఠశాల ప్రాంగణంలో నిర్వహణ
- బాలబాలికల ప్రతిభకు షాద్నగర్ టౌన్ లెవెల్ చెస్ టోర్నమెంట్ వేదిక




**వార్త పత్రిక షాద్ నగర్ ఫిబ్రవరి02:** షాద్నగర్ పట్టణంలో ఈ నెల ఫిబ్రవరి 8వ తేదీన ఇండియన్ హైట్స్ పాఠశాలలో టౌన్ లెవెల్ చెస్ టోర్నమెంట్ 2026 పాఠశాల ప్రిన్సిపల్ విశ్వేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ విశ్వేశ్వర్ మాట్లాడుతూ... చదరంగం క్రీడపై ఆసక్తి ఉన్న చిన్నారులు, యువ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను వెలుగులోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ టోర్నమెంట్లో అండర్ 08, 10, 12, 14, 16 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలకు ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేయగా, ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల చెస్ క్రీడాకారులు ముందస్తుగా తమ సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని సూచించారు. అదే విధంగా చివరి తేదీ ఫిబ్రవరి 6 వరకే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. మరిన్ని వివరాలు మరియు రిజిస్ట్రేషన్ కోసం 9133344664, 9346843126 నంబర్ను సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు. ఈ పోటీలు విద్యార్థుల్లో మేధస్సు వికాసానికి, క్రమశిక్షణకు, నిర్ణయాత్మక శక్తి పెంపొందించడానికి ఎంతో దోహదపడతాయని, షాద్నగర్లో చెస్ క్రీడకు కొత్త ఉత్సాహం తీసుకొస్తాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## కేంద్ర బడ్జెట్ లో విద్యారంగానికి అన్యాయం

- కేంద్ర ప్రభుత్వం పేదలకు విద్యను దూరం చేసే కుట్ర
- ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆద్యక్ష కార్యదర్శులు

షాహిద్ వరక అజిత్



**వార్తపత్రిక (ప్రతినిధి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ప్రశాంత్ ఫిబ్రవరి 02 :** కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ యందు ప్రవేశపెట్టిన2026-2027 వార్షిక బడ్జెట్ లో విద్యా రంగానికి అన్యాయం చేస్తున్నది. 12 ఏళ్ల మోడీపాలనలో విద్యా రంగానికి కేటాయింపులు తగినమొత్తంలో జరగటంలేదు. ఈ సంవత్సరం 53.5 లక్షల కోట్ల మొత్తం బడ్జెట్లో విద్యకు కేటాయించిన నిధులు కేవలం 1,39,289 కోట్లు. ఇది మొత్తం బడ్జెట్లో 2.6 శాతం మాత్రమే! ఈ నిధులు పెరిగినట్లు కనిపించినప్పటికీ మొత్తం బడ్జెట్ లో శాతంలో పెరుగుదల లేదు. కేంద్ర బడ్జెట్ లో కనీసం 10%, జిడిపిలో 6శాతం నిధులు కేటాయించాలని అనేక సంవత్సరాలుగా విద్యావేత్తలు, మేధావులు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నా కూడా ప్రభుత్వం కనీసం పట్టించుకునే పరిస్థితి లేదు. తెలంగాణ విభజన హామీ చట్టంలో ఉన్న విద్యాసంస్థలను కేటాయించకుండా, రాష్ట్రానికి ప్రత్యేక నిధులు కేటాయించకుండా అడుగడుగునా మొండి వైఖరిని ప్రదర్శిస్తుంది. 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్న కూడా తెలంగాణకి రావలసిన నిధులు, హక్కుల గురుంచి నోరుమెదపలేని పరిస్థితి నెలకొన్నది. రాజకీయ ప్రసంగాలు చేయడంలో ముందు వరుసలో ఉండే బీజేపీ ఎంపీలు రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా చేతులు కట్టుకొని ఉంటూ.. తెలంగాణలో ఉన్న విద్యార్థులను, ప్రజలను మోసం చేస్తున్నారు. గత సంవత్సరం బడ్జెట్ 48,21,000,ల కోట్లు కాగా విద్యకు కేటాయించింది 1,28,628 కోట్లు, మొత్తం బడ్జెట్ లో 2.6 శాతం మాత్రమే. బడ్జెట్ కేటాయింపులు లేకుండా బడ్జెట్ ప్రసంగాలు ఎన్ని చేసినా క్షేత్రస్థాయిలో పేద, మధ్యతరగతి ప్రజలకు విద్య అందని ద్రాక్షగా మిగులుతుందఅని అన్నారు.

# అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

- వార్డు సమస్యల పరిష్కారమే లక్ష్యం
- బిజెపి అభ్యర్థిని గెలిపిస్తే వార్డు మరింత అభివృద్ధి



**దుబ్బాక: వార్త పత్రిక:** భారతీయ జనతా పార్టీతోనే మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందని బిజెపి జిల్లా నాయకులు బాసంగారి వెంకట్ అన్నారు. సోమవారం రోజున దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని 19 వ వార్డులో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ బలపరిచిన 19వ వార్డు అభ్యర్థి కారంపూరి భవాని- ఉదయకర్ ను, కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మున్సిపాలిటీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేస్తుందని వారన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఇటు రాష్ట్రంలో అటు కేంద్రంలో లేదన్నారు. ఒకవేళ టిఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే మన ఓటు అభివృద్ధికి నోచుకోకుండా పోతుందని అన్నారు. 19వ వార్డు బిజెపి అభ్యర్థి భవాని విద్యావంతురాలని, విద్యావంతురాలుకు ఓటు వేసి గెలిపిస్తే సమస్యల పట్ల మంచి అవగాహన ఉండి వార్డుని అభివృద్ధి పదంలో తీసుకెళ్లేందుకు ముందుకు వెళుతుందన్నారు. వార్డు ప్రజలు ఓటుకు నోటు తమ్ముడు పోకుండా మద్యానికి బానిస కాకుండా మంచి నాయకురాల్ని గెలిపించుకున్నట్లయితే 19 వ వార్డు అభివృద్ధి పథంలో ముందుంటుందని అన్నారు. గత ఎన్నికల్లో దుబ్బాక మున్సిపాలిటీలో 20 వార్డుల్లో 19 వ వార్డు ఒక్కటి మాత్రమే బిజెపి గెలిచిందని, కానీ నేడు దుబ్బాక మున్సిపాలిటీ పై బీజేపీ జెండా ఎగరడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. వార్డు ప్రజల సమస్యల కోసం నిరంతరం కృషిచేసే గొప్ప వ్యక్తి విద్యావంతురాలు కారంపురి భవాని అని వారన్నారు. వార్డు ప్రజలు ఒకసారి ఆలోచించి విద్యావంతురాలు అయిన బిజెపి అభ్యర్థి కారంపూరి భవాని ,కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వార్డు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇన్చార్జి దూలం వెంకట్ గౌడ్ , బిజెపి నాయకులు మల్లు గారి రమణారెడ్డి, గవ్వల రమేష్, కారంపూడి బాలరాజ్, పగ డాల నరేందర్, అంబటి శివ ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# "పాపం ఆ జీవిన ఆలా హింసించకండి దానిని వదిలేయండి"

**వార్తపత్రిక (ప్రతినిధి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ప్రశాంత్ ఫిబ్రవరి 02 :** ఒక రోజు హిట్లర్ ఒక కోడిని తీసుకుని కేబినెట్ సమావేశానికి వచ్చాడు. ఆ కోడి తలను తన చేతి కింద బిగించి పట్టుకున్నాడు. నడుస్తూనే, కోడి ఈకలను ఒక్కొక్కటిగా పీకడం మొదలుపెట్టాడు. కోడి తీవ్ర వేదనతో కేకలు వేస్తూ, తప్పించుకోవడానికి తీవ్రంగా ప్రయత్నించింది. కానీ హిట్లర్ దానిని వదలలేదు; దాని అరుపుల్ని ఏమాత్రం పట్టించుకోకుండా ఈకలు పీకుతూనే ఉన్నాడు. అది చూసిన కేబినెట్ సభ్యులు అన్నారు:"పాపం ఆ జీవిన ఆలా హింసించకండి. దానిని వదిలేయండి."కానీ హిట్లర్ ఎవరి మాట వినలేదు. చివరికి ఆ కోడి ఈకలన్నీ పీకేసి, దాన్ని నేల మీదకు విసిరేశాడు.

తర్వాత తన జేబులోంచి కొంత ధాన్యం తీసి, ఆ కోడికి వేయడం ప్రారంభించాడు. ఆ స్థితిలో, ఆకలితో అలమటిస్తున్న ఆ కోడి మళ్లీ హిట్లర్ చేతి వైపే చూడటం మొదలుపెట్టింది. హిట్లర్ దానిని దగ్గరకు పిలుస్తూ ధాన్యం చూపించాడు. కొద్దిసేపటికి ఆ కోడి అతని దగ్గరకు వచ్చి కూర్చొని, ఆ కొద్ది ధాన్యాన్ని తినడం ప్రారంభించింది. ఇప్పటివరకు అతని నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించిన అదే కోడి, ఇప్పుడు మళ్లీ అతని పక్కనే కూర్చుంది. కేవలం కొద్దిపాటి ధాన్యం కోసం..

దాన్ని చూసి కేబినెట్ సభ్యులు ఆశ్చర్యంతో అడిగారు:

"ఇది ఏమిటి"అప్పుడు హిట్లర్ అన్నాడు:

"ఓటర్లు కూడా ఇలాగే ఉంటారు. నాలుగున్నర సంవత్సరాల పాటు మనం వాళ్ల ఈకలు పీకుతాం. ఆ తర్వాత, చివరి ఆరు నెలల్లో కొద్దిపాటి ధాన్యం వేస్తాం.

ఆ కొద్దిపాటి లాభాలకోసం, నాలుగున్నర సంవత్సరాల అన్యాయాలను ఓటర్లు మర్చిపోయి,

మళ్లీ మనకే ఓటేస్తారు..

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదల సాయం : రాష్ట్ర మంత్రి నిమ్మల

- కూటమి ప్రభుత్వం మానవత్వంతో పని చేస్తుంది
- రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి పరుగులు పెడుతోంది
- 59 మందికి 24.65 లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మంత్రి రామానాయుడు



**పోడూరు, ( వార్తాపత్రిక ), ఫిబ్రవరి - 2 :** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు సాయమని, రాష్ట్రంలో పేదలు, మధ్య తరగతి వర్గాల పట్ల కూటమి ప్రభుత్వం మానవత్వంతో పని చేస్తుందని, అందుకు నిదర్శనం వారం వారం క్రమం తప్పకుండా లక్షలాది రూపాయలు అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి సాయమేనని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లులోని ఆయన క్యాంపు కార్యాలయం వద్ద పాలకొల్లు నియోజకవర్గంలో 59 మందికి వైద్య సాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 24.65 లక్షల చెక్కులను, సీఎం చంద్రబాబు ఫోటోను కూటమి నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేద వర్గాల వైద్య ఖర్చులను భరించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సహాయ నిధిని పునరుద్ధరించి పెద్ద ఎత్తున సాయం అందిస్తూ ఆదుకుంటున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో మేలు పొందిన ప్రతి ఒక్కరు మరో 10 మందికి మంచిని చెప్పాలని కోరారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూపాయి కూడా సాయం అందలేదన్నారు. ఒక్క పాలకొల్లు నియోజకవర్గంలోనే 20 నెలల కూటమి ప్రభుత్వంలో పది కోట్లు కు పైగా సాయం అందించినట్లు మంత్రి రామానాయుడు చెప్పారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతున్నాయని అటువంటి మంచి కూటమి ప్రభుత్వాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన కూటమి నాయకులు పాల్గొన్నారు

# సింగరేణి కొత్తగూడెం ఏరియాలో అసిస్టెంట్ చైన్మెన్ మరియు సర్వే మజ్దూర్ పోస్టుల భర్తీ నిమిత్తం వ్రాత ప్రాక్టికల్ పరీక్ష









**వార్తపత్రిక (ప్రతినిధి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ప్రశాంత్ ఫిబ్రవరి 02 సింగరేణి :** కొత్తగూడెం ఏరియాలో ఖాళీగా ఉన్న "04" అసిస్టెంట్ చైన్మెన్ పోస్టుల ఇంటర్నల్ భర్తీ కోసం సర్వే మద్దూర్ గా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల నుండి దరఖాస్తులను ఆహ్వానించగా (10) పదిమంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోవడం అయినది అందులో తొమ్మిది (09) మంది ఈరోజు నిర్వహిస్తున్న ప్రాక్టికల్ టెస్ట్ కు హాజరైనారు. మరియు "10" సర్వే మజ్దూర్ పోస్టుల ఇంటర్నల్ భర్తీ కోసం జనరల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల నుండి దరఖాస్తులను ఆహ్వానించగా 96 మంది దరఖాస్తులు చేసుకున్నారు వారిలో ఈరోజు 82 మంది వ్రాత పరీక్షకు హాజరుకావడమైనది. ఈ పరీక్ష నిర్వహణ కార్యక్రమం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఆదేశానుసారం ఇన్చార్జి ఎస్ఓటు జిఎం ఎం. వెంకటేశ్వర్లు గారి పర్యవేక్షణలో ఎజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు గారి ఆధ్వర్యంలో ఏరియా సర్వే ఆఫీసర్ డి.వెంకటేశ్వర్లు గారి అధ్యక్షతన, జివిటిసి మేనేజర్ జి లక్ష్మణ్ గారి సహకారంతో జివిటిసి, రుద్రంపూర్ నందు నిర్వహించుకోవడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంచార్జ్ ఎస్ ఓ టు జి ఎం వెంకటేశ్వర్లు గారు హాజరై ఈ వ్రాత పరీక్ష ఏర్పాటుచేసిన ఏ, బి మరియు సి సెట్ల వారీగా ఉన్న ఎగ్జామ్ పేపర్ ను ఎగ్జామ్ రాయడానికి వచ్చిన ఉద్యోగుల సమక్షంలో ఓపెన్ చేసి వారికి ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సర్వే మజ్దూర్ పోస్టుల భర్తీ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని ఉద్యోగులు ఎటువంటి ప్రలాభాలకు పోకుండా వారికిచ్చిన ఎగ్జామ్ పేపర్ ను కాపీ కొట్టకుండా రాయాలని అన్నారు. అలాగే ప్రాక్టికల్ టెస్ట్ రాయడానికి వచ్చిన సర్వే మజ్దూర్ ఉద్యోగులకు కూడా అసిస్టెంట్ చైర్మన్ పోస్టుకు సర్వే మజ్దూర్ గా విధులు సక్రమంగా నిర్వహిస్తూ, సర్వే కొలతలపై తగిన ప్రావీణ్యం, నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేయడం జరుగుతుందని తెలియజేశారు.

ఈ పరీక్ష పూర్తి పారదర్శకంగా నిర్వహించినందుకు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు గారు ఈ పరీక్ష నిర్వహించిన నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ఓటు జిఎం ఎం. వెంకటేశ్వర్లు గారితో పాటు ఎజిఎం (పర్సనల్) జీవి. మోహన్ రావు, ఏరియా సర్వే ఆఫీసర్ డి. వెంకటేశ్వర్లు, డివైపిఎం జి. హరీష్, జి.వి.టి.సి మేనేజర్ జి.లక్ష్మణ్, జి.వి.టి.సి కార్యాలయ అధికారి కే. చంద్రశేఖర్, సర్వే విభాగం అధికారులు సుబ్రహ్మణ్యం, ఓం ప్రకాష్ మరియు పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, జివిటిసి కార్యాలయ సిబ్బంది, రాత పరీక్ష ఒ ప్రాక్టికల్ టెస్ట్ రాయడానికి వచ్చిన ఉద్యోగులు పాల్గొన్నారు.

# కాలనీల భద్రతకు సీసీ కెమెరాలు ఎంతో కీలకం

- నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం : ఎమ్మెల్యే కెపి. వివేకానంద్



**వార్తపత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 2:** నేరాల నియంత్రణకు, ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పద్మనగర్ ఫేస్1లో సుమారు రూ.4.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల వ్యవస్థను ఆయన అధికారికంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కాలనీవాసులకు మౌలిక సదుపాయాల కల్పనతో పాటు వారి భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కాలనీ భద్రతను దృష్టిలో ఉంచుకుని సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేసిన సంక్షేమ సంఘం సభ్యులను ఆయన అభినందించారు. సీసీ కెమెరాల ద్వారా కాలనీ మొత్తం నిఘా నీడలో ఉండి, నేరాలకు అడ్డుకట్ట పడుతుందన్నారు.కాలనీ అభివృద్ధి వేగవంతం కావాలంటే సంక్షేమ సంఘం సభ్యులకు కాలనీవాసులు మద్దతుగా నిలబడి ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కె.ఎం. గౌరీష్, ఎస్సై ఏ. వినోద్ కుమార్, వాటర్ వర్క్స్ ఏఈ రవి, కాలనీ అధ్యక్షులు సత్తిరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,

వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రధాన కార్య దర్శి దేవేందర్ రెడ్డి, కోశాధికారి ప్రసాద్ రావు, సలహాదారులు ముత్యాలు, శివనాగిరెడ్డి, జయ ం సింహారెడ్డి, కాసింపిరా తదితరులతో పాటు కాలనీ సభ్యులు, సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బౌరంపేట్‌లో ఎల్లమ్మ మల్లన్న కళ్యాణోత్సవం



**వార్తపత్రిక, కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 2:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని బౌరంపేట్‌లో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం, మల్లన్న స్వామి కళ్యాణోత్సవ కార్యక్రమంలో స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

జాతర సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు హాజరైన ఆయన రేణుక ఎల్లమ్మ తల్లి, మల్లన్న స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...రేణుక ఎల్లమ్మ తల్లి మరియు మల్లన్న స్వామి ఆశీస్సులు, దీవెనలు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పద్మా రెడ్డి, వెంకటేష్ యాదవ్, యాదవ రెడ్డి, నాగరాజ్ యాదవ్, మల్లేష్ ముదిరాజ్, బల్వంత్ రెడ్డి, జంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ పీసరి కృష్ణారెడ్డి, బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, కూన రఘు, ప్రభాకర్ రెడ్డి, జైరాం తదితర నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే



**వార్తపత్రిక, కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 2:** కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పద్మానగర్ ఫేజ్--1లో రూ.43 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత 12 సంవత్సరాల కాలంలో పద్మానగర్ ఫేజ్--1 కాలనీని మౌలిక వసతుల పరంగా ఆదర్శవంతంగా అభివృద్ధి చేశామని తెలిపారు. కాలనీ అభివృద్ధికి సంక్షేమ సంఘం సభ్యులు నిరంతరం సహకరిస్తూ, అవసరమైన కొత్త పనులను తమ దృష్టికి తీసుకువస్తుండటం సంతోషకరమన్నారు. రానున్న రోజుల్లో కూడా కాలనీ అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కె.ఎం. గౌరీష్, వాటర్ వర్క్స్ ఏఈ రవి, ఎస్సై ఏ. వినోద్ కుమార్, కాలనీ అధ్యక్షులు సత్తిరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి, కోశాధికారి ప్రసాద్ రావు, సలహాదారులు ముత్యాలు, శివనాగిరెడ్డి, జయసింహారెడ్డి, కాసింపిరా తదితరులతో పాటు కాలనీ సభ్యులు, సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణకు ప్రతీక సంప్రదాయంగా జరుపుకునే జాతరలు

- ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 2:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని దుండిగల్ సర్కిల్ భౌరంపేట్ గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి మల్లన్న జాతర కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన రేణుకా ఎల్లమ్మ తల్లి, మల్లన్న స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఇటువంటి సంప్రదాయ పండుగలు మన సంస్కృతి, ఐక్యతకు ప్రతీకలని పేర్కొన్నారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు శంభీపూర్ కృష్ణ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భౌరంపేట్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మురళి యాదవ్, విష్ణు వర్ధన్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు యస్.వి. సురేందర్ రెడ్డి, పోలీస్ గోవింద్ రెడ్డి, ధర్మారెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్లు జీతయ్య, మహిపాల్, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్లమ్మ మల్లన్న జాతర మహోత్సవాలు



**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 2:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని బౌరంపేట్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం మరియు మల్లన్న స్వామి జాతర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ కోలన్ చంద్రశేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాచారం మురళి యాదవ్, మహిపాల్ రెడ్డితో పాటు వ్యాపార వేత్తలు శ్రీనివాస్ రావు, కోలన్ నరేందర్ రెడ్డి, కోలన్ రాజ్ మోహన్ రెడ్డి, నర్సింహా రెడ్డి, హరి నారాయణ హాజరై అమ్మవారికి, మల్లన్న స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి, అమ్మవారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రాల సేకరణ




**వార్త ప్రతిక :-తొర్రూరు :** మండలంలోని ఖానాపురం గ్రామానికి చెందిన కుర్ర నారాయణ మృతి చెందడంతో సోమవారం వారి కుటుంబ సభ్యులు నేత్ర దానానికి అంగీకరించడంతో కూల్ గ్యాట్ డాక్టర్ పి.కిరణ్ కుమార్ నేత్రాలను సేకరించగా క్లబ్ అధ్యక్షులు డాక్టర్ రామ నరసయ్య ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామ నర్సయ్య మాట్లాడుతూ నేత్రదానం మరొకరికి ప్రాణదానమన్నారు. నేత్రాలను అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి దామెర సరేష్, జెర్సీ చిదురాల నవీన్, క్లబ్ సెక్రెటరీ ముడుపు రవీందర్ రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదిస్తే 10 వ వార్డును అభివృద్ధి చేసి చూపిస్తా
## బీఆర్ఎస్ 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రుద్రోజు విజయ్ భాస్కర్



**వార్త ప్రతిక :-తొర్రూరు :** మున్సిపల్ ఎన్నికల్లో ఆశీర్వదిస్తే 10వ వార్డును అభివృద్ధి జరుగుతుందని బీఆర్ఎస్ 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రుద్రోజు విజయ్ భాస్కర్ అన్నారు. బీఆర్ఎస్ 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మద్దతు దారులతో కలిసి సోమవారం 10వ వార్డులో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. మున్సిపాలిటీలోని 10వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాడని అన్నారు. నిత్యం ప్రజల్లో ఉండి పనిచేసే తమకు వార్డు ప్రజల మద్దతు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఓట్ల కోసమే వచ్చే ఆ నాయకుల మాటలు నమ్మొద్దు అన్నారు. తనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వార్డుఅధ్యక్షులు పసుమర్తి సీతారాములు, శ్రీకాంత్ గౌడ్, నాయకులు స్వామి గౌడ్, దొంగరి ఉపేందర్, ప్రవీణ్, భారీగా వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదిస్తే నాలుగో వార్డ్ అభివృద్ధి చేసి చూపిస్తా
## నాలుగో వార్డ్ కౌన్సిలర్ బెల్లం సురేష్




**వార్త ప్రతిక:-మరిపెడ :** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మున్సిపాలిటీ.కేంద్రం లోని 04వ వార్డు లో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేయగలరని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించిన.బిఆర్ఎస్ పార్టీ 04వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బల్లెం సురేష్ మాచర్ల బధ్రయ్య,కొచ్చర్ల రవి,వీరబోయిన మురళి,రేఖ నాగయ్య, శ్రీరంగం రమేష్,మిడతపల్లి శ్రీను,దారెల్లి వెంకన్న,కేసోజు సాయి,కొక్కు సునిల్,కళ్యాణ్, వెంకన్న,కందుల దిలీప్,సత్తార్ షేక్,అచ్చయ్య,వీరబోయిన,కళ్యాన్, జెడల కళ్యాన్, కొమ్ము సుధాకర్,సురేష్,జగన్ తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో
## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఘన స్వాగతం



**వార్త పత్రిక , రాజేంద్రనగర్, ఫిబ్రవరి 02 :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శంషాబాద్ ఎయిర్పోర్టులో కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. రంగారెడ్డి జిల్లా రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో సోమవారం దావోస్ పర్యటన ముగించుకొని శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పలువురు నాయకులు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర అభివృద్ధి పెట్టుబడుల ఆకర్షణలో ముఖ్యమంత్రి కృషి ప్రశంసిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతులకు స్థిర ఆదాయానికి సమీకృత వ్యవసాయం ఉత్తమ మార్గం







**: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**వార్తపత్రిక (ప్రతినిధి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ప్రశాంత్ ఫిబ్రవరి 02 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రైతులకు స్థిరమైన, నిరంతర ఆదాయం సాధించేందుకు సమీకృత వ్యవసాయ విధానం ఉత్తమ మార్గమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని లోతువాగు గ్రామంలో రైతు పడిగా ప్రశాంత్ ఏర్పాటు చేసిన సమీకృత వ్యవసాయ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో అమలు చేస్తున్న సమీకృత, ఆధునిక వ్యవసాయ పద్ధతులను ఆయన పరిశీలించారు. ఈ సమీకృత వ్యవసాయ కేంద్రంలో ఆకుకూరలు, మునగతో పాటు వివిధ రకాల పండ్ల మొక్కలను పూర్తిగా డ్రిప్ ఇరిగేషన్ విధానంలో సాగు చేస్తున్న తీరును కలెక్టర్ ప్రశంసించారు. నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ అధిక దిగుబడులు సాధిస్తున్నందుకు రైతు పడిగా ప్రశాంత్‌ను అభినందించారు. అలాగే యూనిట్‌లో కొనసాగుతున్న కొర్రమీను చేపల పెంపకం, మేకల పెంపకం, బ్యాక్‌యార్డ్ మదర్ యూనిట్, డక్స్ యూనిట్‌లను కూడా పరిశీలించి, వాటి నిర్వహణపై రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ తరహా సమీకృత వ్యవసాయ యూనిట్లు జిల్లాలోని ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తాయని కలెక్టర్ అన్నారు. అనంతరం మైలవరం గ్రామంలో రైతు మాడె కృష్ణవేణి ఏర్పాటు చేసిన కౌజు పిట్టల యూనిట్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ యూనిట్‌ను కేవలం రూ.25,000/- తక్కువ పెట్టుబడితో షెడ్ నిర్మాణం, ఫెన్సింగ్, కౌజు పిల్లలు, ఫీడ్ మరియు అవసరమైన పరికరాలతో ఏర్పాటు చేసిన విధానాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. తక్కువ



పెట్టుబడితో గ్రామీణ మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ఈ యూనిట్లను జిల్లాలో విస్తృతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని , జిల్లాలో ఈ విధంగా 500 కౌజు పిట్టల యూనిట్లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే మైలవరశీ గ్రామానికి చెందిన యువ రైతు కుంజా సందీప్ అమలు చేస్తున్న ప్రకృతి సేంద్రియ వ్యవసాయ విధానాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. అనేక రకాల సమీకృత పంటల సాగుతో పాటు జీవామృతం, పంచగవ్య వంటి సేంద్రియ ఎరువుల తయారీ యూనిట్లను పరిశీలించి, సేంద్రియ వ్యవసాయం ద్వారా నేల సారవంతత పెరిగి, సాగు ఖర్చులు తగ్గడంతో పాటు రైతులకు దీర్ఘకాలిక లాభాలు సాధ్యమవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా యువ రైతు కుంజా సందీప్‌ను కలెక్టర్ అభినందిస్తూ, సేంద్రియ సాగును మరింత విస్తృతంగా చేపట్టాలని పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ గ్రామంలోని యువ రైతులకు సమీకృత వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు సుజాతనగర్‌లోని రవి హైబ్రిడ్ సీడ్స్ కేంద్రాన్ని సందర్శించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, సమీకృత వ్యవసాయ విధానం రైతులకు స్థిరమైన, నిరంతర ఆదాయాన్ని అందించే ఉత్తమ మార్గమని తెలిపారు. ఒకే వ్యవసాయ క్షేత్రంలో పంటల సాగుతో పాటు పశుపోషణ, పక్షుల పెంపకం, చేపల పెంపకం వంటి అనుబంధ కార్యకలాపాలను సమన్వయంతో చేపట్టడం వల్ల సాగులోని ప్రమాదాలు తగ్గి లాభాలు పెరుగుతాయని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక సాగునీటి పద్ధతుల వినియోగంతో నీటి వృథా తగ్గి దిగుబడులు మెరుగుపడతాయని అన్నారు. తక్కువ పెట్టుబడితో కౌజు పిట్టల యూనిట్లు, బ్యాక్‌యార్డ్ యూనిట్లు, సేంద్రియ వ్యవసాయం వంటి కార్యక్రమాలు గ్రామీణ యువత, మహిళలకు మంచి ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని తెలిపారు. జిల్లాలో ఈ తరహా మోడల్ యూనిట్లను విస్తృతంగా ఏర్పాటు చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకయ్య,సంబంధిత శాఖల అధికారులు, స్థానిక రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# "పదేళ్లు పత్తాలేరు.. ఇప్పుడొచ్చి దండాలు పెడుతున్నారా"

- పేదోళ్లకు రేషన్ కార్డు ఇవ్వనోళ్ళు.. ఓట్లడిగేందుకు ఏ ముఖం పెట్టుకొస్తున్నారు
- మిమ్మల్ని ముంచింది 'కారు' సర్కారు.. గట్టెక్కించేది 'హస్తం' ప్రభుత్వమే
- ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచార హోరులో గులాబీ నేతలపై మంత్రి పొంగులేటి నిప్పులు





**వార్తపత్రిక ( ప్రతినిధి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ప్రశాంత్ ఫిబ్రవరి 02 :** ఏదులాపురం మున్సిపాలిటీ : "పదేళ్ల పాటు ప్రజలను గాలికొదిలేసి.. ఇవాళ ఎన్నికలు రాగానే దండాలు పెట్టుకుంటూ వస్తున్న నాయకులను నమ్ముదామా పేదోడికి ఓ రేషన్ కార్డు ఇవ్వడానికి మనసు రాని వాళ్లకు మళ్లీ ఓట్లు వేయాలా" అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గులాబీ నేతలపై విరుచుకుపడ్డారు. సోమవారం ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 2, 22, 23, 24, 26, 27వ వార్డుల్లో నిర్వహించిన రోడ్ షోల్లో ఆయన ప్రసంగం ఆద్యంతం వాడివేడిగా సాగింది. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏ సంక్షేమం అర్హుల దరిచేరకుండా వారిని నమ్మించి మోసం చేసిన ఘనత ముమ్మాటికీ వారిదేనని ఎద్దేవా చేశారు. ఇప్పుడు తాము చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

గాలి మోటార్ల నాయకులకు.. గల్లీ కష్టాలేం తెలుసు

గత ప్రభుత్వ తీరుపై పొంగులేటి తనదైన శైలిలో సెటైర్లు వేశారు. "నాడు ఫామ్ హౌస్‌లకే పరిమితమై, గాలి మోటార్లలో తిరిగిన నాయకులకు.. ఈ గల్లీల్లో డ్రైనేజీలు పొంగుతుంటే, ఇళ్లు మునుగుతుంటే ఏనాడైనా కనిపించాయా?" అని నిలదీశారు. రాజీవ్ గృహకల్ప వాసులు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోని వారు, ఇవాళ ఎన్నికల కోసం కొత్త నాటకాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు ఇచ్చి ఆకలి తీర్చామని, అది కాంగ్రెస్ మార్కు పాలన అని చెప్పారు. ముంపు కష్టాలకు 'రిటైనింగ్' చెక్



"మాట ఇస్తే మడమ తిప్పే అలవాటు తనకు లేదన్నారు... జూన్ కల్లా కరకట్ట పూర్తి చేసి మీ ముంపు కష్టాలు తీర్చి తీరుతా" అని మంత్రి మరోమారు హామీ ఇచ్చారు. రూ. 690 కోట్లతో నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ ఏదులాపురానికి రక్షణ కవచంలా మారుతుందని, రాజీవ్ గృహకల్ప ఇళ్లకు కొత్త హంగులు అద్దడంతో పాటు ప్రతి ఇంటికీ నల్లా నీరు ఇచ్చే బాధ్యత తనదని భరోసా ఇచ్చారు. ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో కలిపి సుమారు రూ.308 కోట్లతో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని, ఏదులాపురాన్ని రాష్ట్రానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. అభివృద్ధి కావాలంటే హస్తం గుర్తుకే ఓటేయాలని, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పొంగులేటి పిలుపునిచ్చారు.

# రావినారాయణ రెడ్డి పోరాటం స్ఫూర్తిదాయకం

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**వార్తపత్రిక, హైదరాబాద్ ఫిబ్రవరి 2:** తెలంగాణ సాయుధ పోరాట వీరుడు, పద్మవిభూషణ్ రావినారాయణ రెడ్డి పోరాటం సమాజానికి గొప్ప స్ఫూర్తిగా నిలిచిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రావినారాయణ రెడ్డి స్మారకార్థం ఏర్పాటు చేసిన జాతీయ అవార్డును సోమవారం జస్టిస్ సుదర్శన్ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ...భూస్వామ్య కుటుంబంలో జన్మించినప్పటికీ తనకు వారసత్వంగా వచ్చిన సుమారు 500 ఎకరాల




భూమిని పేద ప్రజలకు పంచిన గొప్ప వ్యక్తి రావినారాయణ రెడ్డి అని కొనియాడారు. దేశంలోనే అత్యధిక ఓట్లు సాధించి పార్లమెంట్‌కు ఎన్నికై, దేశ పార్లమెంట్‌ను ప్రారంభించిన ఘనత కూడా ఆయనకే దక్కిందన్నారు. యువతకు రాజకీయ నాయకత్వానికి అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో 60 ఏళ్ల వయసులోనే రాజకీయాలకు స్వచ్ఛందంగా వీడ్కోలు పలికి, నిస్వార్థ జీవితం గడిపారని పేర్కొన్నారు. ప్రపంచ చరిత్రలోనే తెలంగాణ సాయుధ పోరాటంకు విశిష్టమైన స్థానం ఉందని సీఎం తెలిపారు.

వార్తపత్రిక
జాతీయ తెలుగు దినపత్రిక
మంగళవారం,
ఫిబ్రవరి 03, 2026



# అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలి

- బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరికలు



వార్త ప్రతిక :-తొర్రూరు :తొర్రూరు మున్సిపాలిటీలోని వార్డులు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించుకోవాలని టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు, మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు అధ్యక్షుడు జాటోతు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో దస్రు తండా చెందిన భూక్య సూర్య, శత్రు, సోమ్లా, భాస్కర్, యాకూబ్, యాకు, విజయ్, రవి, రమేష్, బద్రు, వస్రం, రాజన్న, నరేష్, సురేష్, శీను లతోపాటు పలువురు టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. అనంతరం కాంగ్రెస్ అభ్యర్థి బసనబోయిన ఐలమ్మ గెలుపు కోసం దస్రు,ఎర్ర సోమ్లా తండాలలో ఇంటింట ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు, వడ్డీ లేని రుణాలు అందించిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని దేనిని అన్నారు..ప్రజా ప్రభుత్వంలోనే మున్సిపాలిటీల అభివృద్ధి జరుగుతుందన్నారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే మున్సిపాలిటీ అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రజా సంక్షేమం,పట్టణ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. దస్రు, సోమ్లా తండాలోని సిసి రోడ్లు పూర్తిస్థాయిలో ఏర్పా టు చేస్తామన్నారు. తొర్రూరు మున్సిపాలిటీలో 16 వార్డులలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్ ,నాయకులు దొంగరి శంకర్, కోటేష్, బసనబోయిన రాజేష్ యాదవ్, వినోద్ యాదవ్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ సమస్యల పరిష్కారమే ధ్యేయం

- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్



వార్త పత్రిక , రాజేంద్రనగర్, డిసెంబర్ 02 :బస్తీ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ సర్కిల్, కట్టేదాన్ డివిజన్ లోని ఉద్దశీగడ్డ,పల్లె చెరువు బస్తీలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సోమవారం అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. బస్తీలలో నెలకొన్న ప్రజా సమ స్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, స్థానికులతో ముఖాముఖిమాట్లాడారు.పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ లైన్లను పునరుద్ధరించడం. నిరంతర తాగునీటి సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందుల పరిశీలన.కొత్తగా సి.సి. రోడ్ల నిర్మాణం,నిరంతరం వెలిగేలా వీధి దీపాల ఏర్పాటు .బస్తీలోని స్మశాన వాటికలో అవసరమైన కనీస సౌకర్యాల కల్పన పైఅయన దృష్టి సారించారు.ఎమ్మెల్యే వెంట అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య ఇతర విభాగాల ఉన్నతాధికారులు ఉన్నారు. బస్తీలో గుర్తించిన సమస్యలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా, తక్షణమే ప్రణాళికలు సిద్ధం చేసి పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే గారు ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనుల నాణ్యతలో రాజీ పడకూడదని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎన్ ధనుంజయ టీ ప్రేమ్ గౌడ్ టి సంతోష్ గౌడ్ బస్తీ పెద్దలు యాదయ్య అర్జున్ హరి చరణ్ కిషోర్ ప్రభాకర్ శేఖర్ రాంబాబు బాబన్న అశోక్ సిద్ధం జగదీష్ సహదేవ్ శేఖర్ శ్రీనివాస్ రెడ్డి బి శ్రీనివాస్ లక్ష్మారెడ్డి అనిల్ జగదీష్ రామ్ శేఖర్ నాని నాయకులు, కార్యకర్తలు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఆన్ లైన్ లోనే యూరియా బుకింగ్స్ కొనుగోళ్లు

- మండల వ్యవసాయ అధికారి శ్వేత



వార్త పత్రిక, రాజేంద్రనగర్, డిసెంబర్ 02 :యూరియా ఎరువును పూర్తిగా ఆన్ లైన్ విధానంలో బుక్ చేసుకునే విధానాన్ని రంగారెడ్డి జిల్లాలో అమలు చేస్తున్నారని శంషాబాద్ మండల వ్యవసాయాధికారి శ్వేత తెలిపారు . రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్వేత మాట్లాడుతూరైతులు ఇకపై లైన్ ల్లో నిలబడాల్సిన అవసరం లేకుండా తమ ఇంటి వద్దే ఆప్ ద్వారా బుకింగ్ చేసుకుని 24 గంటల వ్యవధిలో కొనుగోలు చేయాలని సూచించారు. ఈ ఆప్ ద్వారా రైతులు జిల్లాలోని, మండలంలోని అన్ని డీలర్స్, ప్రాథమిక సంఘాల వద్ద అందుబాటులో ఉన్న యూరియా నిల్వలను పరిశీలించి,వారి దగ్గరలోని ఎరువుల దుకాణాలనుండి కొనుగోలు చేయవచ్చు అని చెప్పారు. యూరియా సరఫరాను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించడమే ఈ విధానం ప్రధాన లక్ష్యం అని అన్నారు. బుకింగ్ పట్టాదారులు, ఆర్ఓఆర్, నాన్పట్టా, , ఎన్ డివిస్ రైతులు, కౌలు రైతులు అర్హులు అన్నారు. గుర్తింపు నిర్ధారణకోసం పట్టాపాస్ బుక్ తో లింక్ అయిన మొబైల్ నంబర్ కు ఓటిపి పంపబడుతుంది అన్నారు.. బుంకింగ్ పూర్తయిన తరువాత రైతులకు ఒక ప్రత్యేకమైన బుకింగ్ ఐడీ జనరేట్ అవుతుందని.సాగు విస్తీర్ణం ఆధారంగా యూరియా బ్యాగుల సంఖ్య నిర్ణయించబడుతుందని.రైతులు ఈ విధానాన్ని సద్విని యోగం చేసుకోవాలని వారి సమయాన్ని ఆదాచేసు కోవా లని,ప్ర భుత్వసూ చనలను పాటించాలని మండల వ్యవసా యాధికారి శ్వేత కోరారు.

# ఆంధ్రప్రదేశ్‌లోని ఎత్తైన అర్మాకొండ శిఖరంపై త్రివర్ణ పతాకం

- పర్వతారోహణ చేసిన భూక్యా యశ్వంత్
- భారతదేశం,ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఎత్తైన శిఖరాలను అధిరోహించడమే లక్ష్యంగా ముందుకు..



వార్త ప్రతిక :-మరిపెడ :ఆంధ్రప్రదేశ్‌లోని ఎత్తైన అర్మా కొండ (జింధగడ శిఖరం) పర్వతంపై భారత త్రివర్ణ పతాకం ఎగిరింది. తెలంగాణ రాష్ట్రం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం భూక్యాతండాకు చెందిన భూక్యా రామ్మూర్తి-జ్యోతి దంపతుల కుమారుడు యశ్వంత్ ఆంధ్రప్రదేశ్‌లోని ఎత్తైన అర్మా కొండ (జింధగడ శిఖరం) పర్వతాన్ని ఆదివారం రాత్రి అవలీలగా అధిరోహించారు. ఈ యాత్ర అతని పర్వతారోహణ ప్రయాణంలో మరో ప్రధాన మైలురాయిని సూచిస్తుంది. పర్వతారోహకుడు యశ్వంత్ భారతదేశంలోని 28 రాష్ట్రాలలోని ఎత్తైన శిఖరాలను మరియు ఏడు ఖండాల్లోని ఏడు శిఖరాలను అధిరోహించాలనే అంకితభావంతో కూడిన లక్ష్యంతో యశ్వంత్ ఉన్నాడు, సాహసం, క్రమశిక్షణ మరియు పట్టుదల ద్వారా యువ భారతీయులను ప్రేరేపించడమే లక్ష్యంగా యశ్వంత్ దేశవ్యాప్తంగా ఎత్తైన పర్వతారోహణ ప్రచారంలో భాగంగా అర్మా కొండ యాత్ర జరిగింది. ఈ విజయంతో యశ్వంత్ ఇప్పుడు అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, అస్సాం, రాజస్థాన్ మరియు ఒడిశాలోని ఎత్తైన శిఖరాలను అధిరోహించారు. 28 స్టేట్స్ హై పాయింట్స్ ఛాలెంజ్‌ను పూర్తి చేసే దిశగా తన స్థిరమైన పురోగతిని కొనసాగిస్తున్నారు. యశ్వంత్ అనేక సవాలుతో కూడిన అంతర్జాతీయ ఎత్తైన యాత్రలను విజయవంతంగా పూర్తి చేశాడు, వాటిలో దక్షిణ ఆఫ్రికా టాంజానియాలోని కిలిమంజారో పర్వతం (5,895 మీటర్లు), రష్యాలోని మౌంట్ ఎల్బ్రస్ (5,642 మీటర్లు), ఆస్ట్రేలియాలోని మౌంట్ కోస్సియుస్కో (2,228 మీటర్లు), నేపాల్ లోని మౌంట్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ (5,364 మీటర్లు), లడఖ్ లోని మౌంట్ కాంగ్ యాట్సే 2 (6,250 మీటర్లు), అరుణాచల్ ప్రదేశ్ లోని మౌంట్ గోరిచెన్ (6,488 మీటర్లు) ఎత్తైన పర్వతాన్ని అతి పిన్న వయస్కుడు యశ్వంత్ విజయవంతంగా అధిరోహించాడు. ఈ విజయవంతమైన అధిరోహణ తర్వాత తన ఆలోచనలను పంచుకున్న యశ్వంత్, అంకితభావం, క్రమశిక్షణతో కూడిన శిక్షణ, బలమైన మానసిక ఓర్పు యువ భారతీయులు పర్వతారోహణ, సాహస క్రీడలలో అసాధారణ లక్ష్యాలను సాధించడంలో సహాయపడతాయనే తన నమ్మకాన్ని ప్రతి శిఖరాగ్ర సమావేశం బలపరుస్తుందని యశ్వంత్ పేర్కొన్నాడు. జాతీయ, అంతర్జాతీయ పర్వతారోహణ లక్ష్యాలను సాధించడానికి, అత్యున్నత శిఖరాలపై భారతదేశానికి గర్వంగా ప్రాతినిధ్యం వహించడానికి దగ్గరగా వెళుతున్నప్పుడు రాబోయే యాత్రలకు సన్నాహాలను కొనసాగిస్తున్నట్లు యశ్వంత్ తెలిపారు.

# జోరుగా 13వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని కుడితి సాయి ప్రియా నరసింహారెడ్డి ఇంటింటి ప్రచారం



వార్త ప్రతిక:-మరిపెడ :మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి కుడితి సాయి ప్రియా నరసింహారెడ్డి సోమవారం ఇంటింటిని విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహించారు, 13వ వార్డులోని కాంగ్రెస్ బజారులో ప్రజలను నేరుగా కలుస్తూ తనకు మద్దతు తెలపాలని అభ్యర్థించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రునాయక్ సారథ్యంలో వారి సూచనల తో 13వ వార్డు వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని, తమను భారీ మెజార్టీతో గెలిపించాలని, 13వ వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు, వార్డులో ఉన్న ప్రజా సమస్యలను తమ సొంత సమస్యలుగా భావించి ఎప్పటికప్పుడు.పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని హామీ ఇచ్చారు, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, ఇంటింటికి సన్న బియ్యం, కళ్యాణ లక్ష్మి, రైతులకు రుణమాఫీ, క్వింటాకు 500 రూపాయల బోనస్, వంటి పథకాలు అద్భుతంగా.అమలవుతున్నాయని, ఈ అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు, వారి వెంట, ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, ఉప్పల మధు, కుడితి వెంకట్ రెడ్డి, చింతల వెంకన్న, లక్ష్మారెడ్డి, ఉప్పల సత్యం, దేవరశెట్టి కృష్ణమూర్తి, ముదిరెడ్డి నరేష్, గంధసిరి కృష్ణమూర్తి, దేవరశెట్టి శ్రీకాంత్, మధు, భాస్కర్, వెంకటేశ్వర్లు, దేవరశెట్టి నిర్మల్ రాజు, ఉపేందర్, మహిళా కార్యకర్తలు భయ్యా నిర్మల, సుభద్ర, నరస్సమ్మ, దేవరశెట్టి ధనమ్మ, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ హక్కులను కాపాడుకుందాం

- విబి జి రామ్ జి చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి
- తెలంగాణ గిరిజన సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్



వార్త ప్రతిక :-గార్ల :ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో వివిజి రాంజీ చట్టాన్ని తీసుకురావడానికి వ్యతిరేకిస్తూ వెంటనే ఉపసంహరించుకొని 2005 ఉపాధి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్ డిమాండ్ చేశారు.ఫిబ్రవరి 2 సోమవారం రోజున గార్ల ఎంపీడీవో గారికి తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మెమోరండం ఇవ్వడం జరిగింది.అనంతరం హరి నాయక్ మాట్లాడుతూ ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్లో కార్మిక కర్షక వ్యవసాయ కార్మికులకు బడ్జెట్లో నిధుల కోత విధించటం కార్పొరేట్లకు పెట్టుబడుదారులకు భూస్వాములకు అనుకూలమైన విధానాలు కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తుందని మండిపడ్డారు. విబి జి రామ్ జి చట్టం, విద్యుత్ సవరణ చట్టం, లేబర్ కోడులు రద్దయేంతవరకు ఆందోళన పోరాటాల నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు రూనువాల్ రాజేష్, బానోత్ మోహన్, భూక్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పాన్ షాప్ ముసుగులో మత్తు వ్యాపారానికి చెక్

- అక్రమ మత్తు వ్యాపారాలపై ఎస్సై స్వప్న శ్యాం ప్రసాద్ ఉక్కుపాదం
- పాన్ షాపుల ముసుగులో మత్తు విక్రయాలపై పోలీసుల ఆకస్మిక తనిఖీలు
- చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు: ఎస్సైల హెచ్చరిక



భద్రాచలం :భద్రాచలం పట్టణంలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు
ఎస్సై స్వప్న, ఎస్సై శ్యాం ప్రసాద్ కలిసి పలు పాన్ షాపుల్లో తనిఖీలు నిర్వహించారు.పాన్ షాపుల ముసుగులో మద్యం లేదా మత్తు పదార్థాలు అమ్ముతున్నారేమో అన్న అనుమానంతో ఈ తనిఖీలు చేశారు.కొన్ని షాపుల్లో అనుమానాస్పద వస్తువులను పోలీసులు పరిశీలించారు. అక్రమంగా మత్తు పదార్థాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సైలు హెచ్చరించారు.చట్టాన్ని ఉల్లంఘించిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టమని తెలిపారు.యువతనుమత్తుకుబానిసలుగామారుస్తున్న వ్యాపారాలపై ఉక్కుపాదం మోపుతామని చెప్పారు.ఇలాంటితనిఖీలు ఇకపై తరచూకొనసాగుతాయని స్పష్టం చేశారు.ప్రజలు కూడా అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.పోలీసుల దాడులతో పాన్ షాప్ యజమానుల్లో భయాందోళన వాతావరణం నెలకొంది


# అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

- బీఆర్ఎస్ 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ధరావత్ పద్మ కిషన్ నాయక్




వార్త ప్రతిక :-తొర్రూరు : రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని బీఆర్ఎస్ 12వ వార్డు అభ్యర్థి ధరావత్ పద్మ కిషన్ నాయక్ అన్నారు.బీఆర్ఎస్ 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పద్మ కిషన్ నాయక్ మద్దతు దారులతో కలిసి సోమవారం ఇంటింటా ప్రచారం చేపట్టారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుమున్సిపాలిటీలోని 12వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాడని అన్నారు.నిత్యం ప్రజల్లో ఉండి పనిచేసే తమకు వార్డు ప్రజల మద్దతు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఓట్ల కోసమే వచ్చే ఆ నాయకుల మాటలు నమ్మవద్దని సూచించారు.తనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, వార్డు ఇంచార్జ్ లు ధర్మారపు వేణు,మైలపాక అనిల్,బిఆర్ఎస్ వార్డు అధ్యక్షులు శంకర బోయిన యాకయ్య,నాయకులు నడిగడ్డ యాదగిరి, గుబ్బ రాము, చింతల ఉపేందర్, ప్రవీణ్, మడిపెద్ది సాయి నిఖిల్, బాల్నే శీను తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ తర్వాత మార్కెట్‌కు ఊపిరి... దేశీయ సూచీల దూకుడు



కేంద్ర బడ్జెట్‌లో పన్నుల అంశాలు మార్కెట్‌ను ఒక్కసారిగా కలవరపెట్టినా, ఇతర ఆర్థిక ప్రోత్సాహక చర్యలు మదుపర్లలో మళ్లీ నమ్మకాన్ని పెంచాయి. ఫలితం గా దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాలతో ముగిశాయి. నిన్నటి ప్రత్యేక ట్రేడి ంగ్ సెషన్‌లో పన్ను ప్రతిపాదనల కారణంగా భారీగా నష్టపోయిన సూచీలు, ఈ రోజు బడ్జెట్‌లోని వృద్ధి దిశగా తీసుకెళ్లే అంశాలపై దృష్టి సారించడంతో జోరు చూపి ంచాయి. ప్రభుత్వ పెట్టుబడులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పరిశ్రమలకు ఊతం వంటి అంశాలు మార్కెట్‌కు బలాన్నిచ్చాయి. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, అదానీ పోర్ట్స్ వంటి హెవీవెయిట్ షేర్లకు వచ్చిన బలమైన కొనుగోళ్లతో సూచీలకు గట్టి మద్దతు లభించింది.ఉదయం స్వల్ప నష్టాల్లో ప్రారంభమైన మార్కెట్, మధ్యాహ్నానికి లాభనష్టాల మధ్య ఊగిసలాడినా, చివరి గంటలో కొనుగోళ్ల ఒత్తిడి పెరగడంతో గణనీయంగా లాభాల్లోకి దూసుకెళ్లింది. ఈ లాభాలతో మదుపర్ల సంపద ఒక్క రోజులోనే సుమారు రూ.5 లక్షల కోట్ల స్థాయికి చేరింది.

# కాలనీల అభివృద్ధికి సహకారం అందిస్తాం



**కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి2 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రతి కాలనీలో మౌలిక వసతులు కల్పనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని బీఆర్ఎస్ ఎల్పీవిప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పద్మానగర్ ఫేస్–1లో రూ.43 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీరోడ్లతో పాటు రూ.4.50 లక్షలతో ఏర్పాటు చేసిన సీసీకెమెరాలను స్థానిక మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 12 ఏళ్ల కాలంలో పద్మానగర్ ఫేస్–1కాలనీని మౌలిక వసతుల కల్పనలో ఒక ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దామని గుర్తు చేశారు.కాలనీ సంక్షేమ సంఘం నిరంతరం కాలనీ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తూ అభివృద్ధి పనుల్లో చురుగ్గా పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేస్తామని కాలనీ అభివృద్ధికి తనవంతు సంపూర్ణ సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఏఈ రవి, ఎస్ఐ ఏ.వినోద్‌కుమార్, కాలనీ అధ్యక్షులు సత్తిరెడ్డి, ప్రధాన కార్యదర్శి దేవేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి ప్రసాద్‌రావు, కిశోర్‌చారి, పప్పిరెడ్డి, సురేందర్‌రెడ్డి, శ్రీనాథ్, కళ్లెం శ్రీనివాస్‌గౌడ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఎంజీయూలో హాస్టల్ విద్యార్థుల ఆందోళన

**- భోజనంలో పురుగులు**

**-- నార్కట్‌పల్లి-నల్లగొండ రహదారిపై రాస్తారోకో**



**రామగిరి, ఫిబ్రవరి 02 :** నల్లగొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ విద్యార్థులు ఆందోళనకు దిగారు. హాస్టల్స్ మెస్‌లో అందించే భోజనంలో తరచుగా పురుగులు వస్తుండడాన్ని నిరసిస్తూ విద్యార్థులు సోమవారం వర్సిటీ ప్రధాన ద్వారం నార్కట్‌పల్లి–నల్లగొండ ప్రధాన రహదారిపై దర్నాకు ఉపక్రమించారు. భోజనంలో పురుగులు వస్తున్నాయని పలుమార్లు అధికా రుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ అల్వాల రవి, హాస్టల్స్ డైరెక్టర్ డాక్టర్ దోమల రమేశ్, హాస్టల్ వార్డెన్స్ విద్యార్థుల వద్దకు వచ్చి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. నిత్యం ఇవే సమస్యలతో ఇబ్బందులు పడుతున్నప్పటికీ సమస్యలు ఎందుకు పరిష్కరించరని విద్యార్థులు ప్రశ్నించారు.నార్కట్‌పల్లి పోలీసులు వచ్చినప్పటికీ తమ సమస్య పరిష్కరించే వరకు ఇక్కడి నుంచి లేచేది లేదని విద్యార్థులు భీష్మంచి కూర్చున్నారు. యూనివర్సిటీ హాజరు విషయంలో 75 శాతం ఉండాలని నిబంధనలు కచ్చితంగా అమలు చేస్తున్న వీసీ, యూనివర్సిటీ విద్యార్థులకు పురుగుల అన్నం పెడుతుంటే ఎందుకు సమస్యను పరిష్కరించారని ప్రశ్నించారు. విద్యార్థుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా ఉంటూ వీసీ బెదిరింపు దోరణితో వ్యవహరిస్తున్నారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# కేంద్ర బడ్జెట్ కార్మికులు, ఉద్యోగుల పాలిట శాపం




**హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 2:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2026–27 వార్షిక బడ్జెట్ సామాన్యుడి ఆశలను నీరుగార్చిందని అఖిల భారత విశ్వవిద్యాలయాల ఉద్యోగుల సమాఖ్య, జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ పుల్లా శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. ఈ బడ్జెట్ పూర్తిగా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా ఉందని, సామాన్యప్రజలు, ఉద్యోగులు, కార్మికులు, నిరుద్యోగులు, పేద వర్గాలను విస్మరించిందని ఆయన ధ్వజమెత్తారు. కాకతీయ యూనివర్సిటీలోని టెక్నికల్ అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఈపీ) ప్రకారం జీడీపీలో 6 శాతం నిధులు విద్యకు కేటాయించాల్సి ఉండగా, ఈ బడ్జెట్‌లో ఆ ఊసే లేదని, కేటాయించిన 1.39 లక్షల కోట్లు ఏ మూలకూ సరిపోవన్నారు.పైగా ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీపై ఎలాంటి ఆంక్షలు లేకపోవడం దారుణమన్నారు. ఆరోగ్య రంగానికి 1.06 లక్షల కోట్లు కేటాయించినా, నియంత్రణలేని ప్రైవేట్ హాస్పిటల్స్ వలన పేదలకు వైద్యం భారంగా మారిందని, వీటిని అరికట్టే చట్టపరమైన నిబంధనలు బడ్జెట్‌లో లేవన్నారు. దేశంలో లక్షలాది ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేయడంపై స్పష్టత లేదన్నారు. 8వ వేతన సంఘం రిపోర్ట్, పాత పెన్షన్ (ఓపీఎస్) పునరుద్ధరణ, ఆదాయం పన్ను పరిమితి పెంచటం వంటి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం గాలికొదిలేసిందని, కార్మిక చట్టాల సవరణ ద్వారా హక్కులను హరించి, ఈ బడ్జెట్ పూర్తిగా 'యాంటీ వర్కర్ -- యాంటీ ఎంప్లాయి' ధోరణిలో రూపొందించబడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.నిర్మల సీతారామన్ ప్రసంగంలో దేశాభివృద్ధి మాటలు బాగున్నా, వాస్తవానికి ఈ బడ్జెట్ పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచేలా ఉందన్నారు. ఇది కేవలం ధనికుల కోసమే రూపొందించబడిందని శ్రీనివాస్ అన్నారు. సమావేశంలో కార్యదర్శి నలుబోల రాము, వి.నందయ్య, మెట్టు రవి, వై.బాబు, వై. రవికుమార్, ప్రేమసాగర్ పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని కాలరాస్తున్న కాంగ్రెస్



**హైదరాబాద్ :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను రాజకీయంగా వేధింపులకు గురిచేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని కాలరాస్తున్నదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్ నిరంతరం తెలంగాణ ప్రజల కోసం పోరాటం చేస్తూనే ఉంటారని అన్నారు. దొంగతనంగా రాత్రికి రాత్రి పోలీసులు కేసీఆర్ నివాసం నందినగర్ ఇంటి గోడకు నోటీస్ అంటించారని విమర్శించారు.కనీసం సుప్రీం కోర్టు గైడ్ లైన్స్ పాటించకుండా నోటీసులు ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వం తీరుకు నిదర్శనంగా నిలుస్తున్నదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్ స్థాయిని తగ్గించలేరని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, పదేండ్లు అభివృద్ధి పథంలో అగ్రభాగాన నిలిపిన అపర భగీరథుడు కేసీఆర్ అని, అలాంటి వ్యక్తిని సిట్ పేరిట విచారణ చేయడం సరికాదన్నారు. విచారణ పేరుతో పోలీసులు హైదరాబాద్ నగరాన్ని అష్టదిగ్బంధనం చేశారని, పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని వేధింపులకు పాల్పడినా ప్రజల పక్షాన పోరాటాలు కొనసాగిస్తూనే ఉంటామని తెలిపారు. కాంగ్రెస్ అరాచక పాలనకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు చేపడుతామని అన్నారు. పాలన చేతకాక, ఇచ్చిన హామీలు అమలు చేయలేక ఇలాంటి డైవర్షన్ డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేండ్లలో డైవర్షన్లు నిత్యకృత్యంగా మారాయని చెప్పారు.

# నాతో పాటు నా భర్త ఫోన్లూ ట్యాప్ చేసినట్లుంది



**హైదరాబాద్, ఫిబ్రవరి 2 :** మాజీ మంత్రి కేటీఆర్ టార్గెట్‌గా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శలు చేశారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో సోమవారం మీడియాతో కవిత మాట్లాడారు. మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎవరు నిలబడ్డ కారు గుర్తుపై ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారని ప్రస్తావించారు.చెడ్డ వాళ్లకి ఓటు వేయాలా.చెడ్డ వాళ్లకి ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారా అని ప్రశ్నించారు. కేటీఆర్ మాటలు నియంతృత్వం, రాచరికపు పోకడలకు నిదర్శనమని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో కులం కాదని.. గుణం చూసి ఓటేయాలని పిలుపునిచ్చారు. పైసలు కాదని.. పని చేసేవారికి ఓటు వేయాలని సూచించారు. మంచి అభ్యర్థులు ఏ పార్టీ నుంచి పోటీ చేసిన ఓటు వేయాలని కోరారు. తెలంగాణ జాగృతి తరఫున మంచి అభ్యర్థులు ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై పోటీ చేస్తున్నారని కవిత పేర్కొన్నారు.రేవంత్‌రెడ్డితో హరీశ్‌రావు కుమ్మక్కు..రేవంత్‌రెడ్డితో హరీశ్‌రావు కుమ్మక్కు అయి.. నాటకాలాడుతున్నారని కవిత విమర్శలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో ఫెయిర్‌గా విచారణ జరగాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై కేసీఆర్‌ని సిట్ విచారణకు పిలిచిందని ప్రస్తావించారు. ఈ కేసులో సిట్ విచారణకు పిలిస్తే ఎవరైనా పోక తప్పదని కవిత స్పష్టం చేశారు.బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం.. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు మోదీ సర్కార్ అన్యాయం చేసిందని కవిత విమర్శలు చేశారు. హైదరాబాద్‌లో వరుసగా అగ్నిప్రమాదాలు జరుగుతున్న ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రశ్నించారు. గంజాయి ముఠా దాడులకు పాల్పడుతున్న కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి హార్వర్డ్ యూనివర్సిటీ ఫీజు సొంతంగా కట్టుకున్నారా..? ప్రభుత్వ సొమ్ముతో కట్టారా అని ప్రశ్నించారు.రేవంత్‌రెడ్డి ఈ విషయంపై ప్రజలకు సమాధానం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ వెళ్లి ఎన్ని ఏంఓయూలు చేసుకున్నారని నిలదీశారు. ఫేక్ కంపెనీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఓయూలు చేసుకుందని ఆక్షేపించారు. కాంగ్రెస్ ఫేక్ ఎంఓయూలపై యువత దృష్టి పెట్టాలని సూచించారు. ఫేక్ ఏంఓయూలపై జాగృతి పోరాటం చేస్తుందని కవిత పేర్కొన్నారు.

# కోఠి కాల్పుల కేసు పోలీసులను తప్పుదోవ పట్టించిన నిందితులు




**హైదరాబాద్, ఫిబ్రవరి 2:** హైదరాబాద్‌లోని కోఠి ఎస్‌బీఐ ఏటీఎం వద్ద జరిగిన కాల్పుల కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ ఘటనలో నిందితులు చాలా తెలివిగా వ్యవహరించి.. పోలీసులనే తప్పుదోవ పట్టించేలా ప్రవర్తించినట్లు తెలుస్తోంది. గత శనివారం ఉదయం బ్యాంక్ ఏటీఎంలో రూ.6 లక్షల నగదు డిపాజిట్ చేయడానికి వెళ్లిన రిన్షద్ అనే వ్యక్తిపై ఇద్దరు దుండగులు తుపాకీతో కాల్పులు జరిపారు. ఈ ఘటనలో రిన్షద్ కాలికి బుల్లెట్ తగలడంతో గాయపడ్డారు. అనంతరం దుండగులు.. బాధితుడి స్కూటీపైనే నగదుతో ఉడాయించారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి.. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా దుండగులను పట్టుకునేందుకు ప్రయత్నాలు చేపట్టారు. సీసీటీవీ దృశ్యాల ఆధారంగా.. దుండగులు స్కూటీపై కాచిగూడ వైపు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. అయితే నిందితులు ఘటన జరిగిన రోజంతా పలు ఆటోలు మారుతూ సిటీలోనే తిరుగుతూ టైంపాస్ చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఆ రోజు హైదరాబాద్ నుంచి బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలుస్తోంది. కాచిగూడ రైల్వే స్టేషన్ వద్ద స్కూటీని వదిలేసి, స్టేషన్ లోపలికి వెళ్లినట్లు నటించిన దుండగులు.. పోలీసులను తప్పుదోవ పట్టించారు. రైలు ఎక్కి పారిపోయారని ఊహించేలా దారి మళ్లించి ఉడాయించారు.కానీ.. నిందితులు రైల్వే స్టేషన్ లోపలికి వెళ్లకుండా సమీపంలోని ఓ డీమార్ట్ వద్ద దుస్తులు మార్చుకుని మరో వేషంలో బయటకు వచ్చినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో బయటపడింది. అక్కడి నుంచి ఆటో తీసుకుని చాంద్రాయణగుట్ట వైపు వెళ్లారు. ఘటన జరిగిన వెంటనే ట్రైన్‌లో వెళితే పట్టుబడతామని ఊహించిన నిందితులు.. ప్లాన్ మార్చుకున్నట్లు తెలుస్తోంది. ఒకరోజు గడిచాక సిటీ వదిలి నార్త్ స్టేట్స్‌కు వెళ్లి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. నెట్‌వర్క్ డేటా, సీసీటీవీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. దుండగుల కాల్పుల్లో గాయపడిన బాధితుడు రిన్షద్.. ప్రస్తుతం ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు దోషులను జైలుకు పంపాలి




**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 2 :** ఫోన్ ట్యాపింగ్ కేసుపై బీజేపీ మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. సిట్ విచారణ త్వరలోనే పూర్తి కావాలని, దోషులను జైలుకు పంపాలని కోరారు. తప్పు చేసినవారు కొడుకైనా, కూతురైనా జైలుకు పంపుతానని.. 2014 జూన్‌లో మాజీ సీఎం కేసీఆర్ శాసనసభలో మాట్లాడారని ప్రస్తావించారు రఘునందన్. ఆ మాటలు.. కేసీఆర్‌కు కూడా వర్తిస్తాయని స్పష్టం చేశారు. సోమవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా పట్టణంలోని పలు వార్డుల్లో ప్రచారంలో రఘునందన్ రావు పాల్గొని ప్రసంగించారు.గజ్వేల్ అభివృద్ధిలో కాంగ్రెస్ సర్కార్ పాత్ర లేదు..గజ్వేల్ అభివృద్ధిలో కాంగ్రెస్ సర్కార్ పాత్ర ఏమీ లేదని బీజేపీ ఎంపీ విమర్శించారు. మాజీ సీఎం కేసీఆర్ తాను పోటీచేసిన గజ్వేల్‌కు 'గడ' అని పేరు పెట్టారని.. సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్‌కు 'కుడ' అని పేరుపెట్టారు తప్ప.. ఆ నియోజకవర్గాల ఆర్థిక స్థితిగతుల్లో ఎలాంటి మార్పులూ లేవని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో గజ్వేల్ అభివృద్ధికి నోచుకోలేదని, రెండేళ్లుగా సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఏమాత్రం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. హైదరాబాద్‌కు మూడు హై స్పీడ్ రైళ్లు..కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను విమర్శించే మూర్ఖులంతా అంధులేనని ఎంపీ రఘునందన్ విమర్శించారు. 'కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు సున్నా అని ఒక్కొక్కరు ఒక్కో తీరుగా మాట్లాడుతున్నారు. ఒకే కుటుంబం నుంచి ఒక్కొక్కరు ఒక తీరుగా వ్యాఖ్యానిస్తున్నారు. బడ్జెట్‌పై ఒక దిక్కు కేటీఆర్.. ఇంకో దిక్కు హరీశ్‌రావు, కవిత మాట్లాడుతున్నారు. కేంద్ర బడ్జెట్‌లో దక్షిణ భారతదేశానికి 7 హైస్పీడ్ రైళ్లు కేటాయిస్తే అందులో హైదరాబాద్‌కు మూడు హైస్పీడ్ రైళ్లు కేటాయించడం జరిగింది. ఈ విషయం.. బావబామ్మర్దులకు కనిపించడం లేదా? గత బడ్జెట్ కంటే రైల్వే రంగానికి ఈసారి 15 శాతం ఎక్కువ బడ్జెట్ కేటాయించారు. ఈ బడ్జెట్‌లో తెలంగాణకు సున్నా అని చెబుతున్నరాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఓసారి బడ్జెట్‌ను పరిశీలించాలి. గతంలో కంటే ఈసారి రూ.1300 కోట్లు రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేటాయించారు' అని రఘునందన్ రావు స్పష్టం చేశారు.

# భాగ్యనగరంపై 'సీత' కన్నుపద్దు ప్రసంగంలో ఎక్కడా వినిపించని హైదరాబాద్



**హైదరాబాద్ :** కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో నగరానికి నిరాశే ఎదురైంది. మహానగరం రూపు రేఖలు మార్చే కీలక ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం రూ.1 లక్ష కోట్ల ప్రాజెక్టుల ప్రతిపాదనలు పంపగా, వాటిలో ఏ ఒక్క దానికి కూడా భరోసా ఇవ్వలేదు. ఒక్క హైస్పీడ్ రైల్ కారిడార్ల అంశంలో తప్ప, ఆ గంటన్నర ప్రసంగంలో మరెక్కడా హైదరాబాద్ పేరు కనిపించలేదు, వినిపించ లేదు.రూ.1 లక్ష కోట్లకు పైగా నిధులు అవసరం : మూసీ పునరుజ్జీవ కార్యక్రమం, ప్రాంతీయ వలయ రహదారి (ఆర్ఆర్ఆర్), మెట్రో రెండో దశ ప్రాజెక్టు, తదితర ప్రాజెక్టులు హైదరాబాద్ అభివృద్ధికి చాలా కీలకమైనవి. కానీ వాటిని పూర్తి చేయడానికి రూ.1 లక్ష కోట్లకు పైగా నిధులు అవసరం. దీంతో రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరుతూ ఎన్నోసార్లు కేంద్రానికి లేఖ రాసిందని, వాటి ప్రస్తావన లేకుండానే బడ్జెట్ రూపుదిద్దుకోవడం నిరాశకు గురి చేసిందని ప్రభుత్వ పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కేంద్ర పద్దులో మౌలిక సౌకర్యాలకు పెద్దపీట వేసినప్పటికీ రాష్ట్రానికి ప్రయోజనం కలిగే ప్రకటనలు లేవని నిపుణులు అంచనా వేస్తున్నారు. హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ, ఆర్ఆర్ఆర్, గ్రీన్? ఫీల్డ్ రేడియల్ రోడ్లు తదితర ప్రాజెక్టులకు నిధులు కేటాయించలేదని పలు సంస్థల అధికారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.మూసీకి మద్దతు తప్పనిసరి : ఈ మహానగరంలో ఉన్న మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును పూర్తి చేయడం చాలా అత్యవసరం. కేంద్ర ప్రభుత్వ సిఫార్సులో మొదటి దశ పనులకు రూ.4 వేల కోట్ల రుణం ఇచ్చేందుకు ఇప్పటికే ఏసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ) ప్రాథమికంగా అంగీకారం తెలిపినప్పటికీ, మిగిలిన దశలు పూర్తవ్వాలంటే కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాల్సిందే.పన్ను మినహాయింపుతో పెరుగుతున్న డిమాండ్? : బడ్జెట్‌లో డేటా సెంటర్లకు ప్రకటించిన పన్ను రాయితీలతో నగరానికి మరిన్ని కేంద్రాలు వచ్చే అవకాశముందని నిర్మాణ సంస్థల అంచనా. హైదరాబాద్?లో ఇప్పటికే అమెజాన్ వెబ్ సర్వీసెస్, మైక్రోసాఫ్ట్ అజూర్ తదితర సంస్థలు డేటా సెంటర్లను కల్గి ఉన్నాయి. టాక్స్ మినహాయింపుతో ఈ రంగంలో పెట్టుబడుల రాకతో ఉపాధి అవకాశాలతో పాటు గృహాలకు డిమాండ్? పెరుగుతుందని జీహెచ్ఆర్ ఇన్‌ఫ్రా సీఈవో కార్తీక్‌రెడ్డి తెలిపారు.

# సుప్రీంకోర్టులో తెలంగాణ సర్కార్‌కు షాక్ ఆ పిటిషన్ తిరస్కరణ




**హైదరాబాద్ :** సోషల్ మీడియాలో చేస్తున్న రాజకీయ పోస్టులపై గతంలో తెలం గాణ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. వివిధ ప్రాంతాల్లో పలు వురుపై క్రిమినల్ కేసులు నమోదు చేసింది. ఈ విషయం తెలంగాణ హైకోర్టుకు చేరింది. పోలీసులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన హైకోర్టు.. రాజకీయ విమర్శలు చేసినంత , క్రిమినల్ కేసులు పెట్టడానికి వీలు లేదంటూ మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ తీర్పును సుప్రీం కోర్టులో సవాల్ చేసిన తెలంగాణ సర్కార్‌కు తాజాగా చుక్కెదురైంది. ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది.ఈ పిటిషన్‌ను సుప్రీం కోర్టు తిరస్కరించడంతో రాష్ట్ర ప్రభుత్వానికి పెద్ద ఎదురుదెబ్బ తగిలినట్లు అయింది. సంబంధం లేని వ్యక్తులు ఇచ్చే ఫిర్యాదుల ఆధారంగా రాజకీయ ప్రత్యర్థులపై కేసులు నమోదు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. తాజాగా పరిణామంతో ఇలాంటి ధోరణికి చెక్ పడుతుందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఇలా విమర్శలు చేసిన వారిపై క్రిమినల్ కేసులు పెడితే.. వారి భావప్రకటన స్వేచ్ఛను హరించినట్లేనని అంటున్నారు.హైకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలు..సోషల్ మీడియాలో రాజకీయ నాయకులను విమర్శిస్తే ఐపీసీ/ బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయకూడదు. దీనికి సంబంధించి జారీ చేసిన మార్గదర్శకాలు పాటించాలి.బాధితులతో సంబంధం లేని థర్డ్ పార్టీ వ్యక్తులు ఇచ్చే ఫిర్యాదులపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడం చట్టవిరుద్ధం. వాక్ స్వాతంత్ర్యాన్ని కాపాడాల్సిన బాధ్యత పోలీసులపై ఉంది. కేవలం విమర్శలకే అరెస్టులకు పాల్పడటం సరికాదు.పరువు నష్టానికి సంబంధించిన ఫిర్యాదులపై.. పోలీసులు నేరుగా ఎఫ్ఐఆర్ నమోదు చేయకూడదు. బాధితులను మేజిస్ట్రేట్‌ను ఆశ్రయించాల్సిందిగా సూచించాలి. బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 174(2) కింద మేజిస్ట్రేట్ జారీ చేసిన ఆదేశాల ప్రకారమే పోలీసులు చర్యలు తీసుకోవాలి.ప్రతి సందర్భంలోనూ యాంత్రికంగా అరెస్టులు చేయకూడదు. దీనికి సంబంధించి అర్నేష్ కుమార్ వర్సెస్ బిహార్ కేసులో.. సుప్రీం కోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను తప్పక పాటించాలి.

Edited,Printed,Published and Owend by Mare Chinnababu , Printed at sravanthi prienters , rtc crass road ,Hyderabad-500001. Published at Plat no : 223 , Gajula Ramaram , Road 1, Hyderabad - 500001, Telangana. Editor : Mare Chinnababu , (TGTEL/33/B45017) e-mail : vaarthpatrika@gmail.com , Cell : 9490617567 , 99081 21111,